ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 35 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుంది : అమిత్ షా



● 2లో

### మోదీ మళ్ళీ అధికారంలోకి వస్తే

# రిజర్వేషన్‌లు రద్దు

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**

రైతుల ఆదాయం పెంచుతానన్న మోడీ.. వారికి ఖర్చులు పెంచారని పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎన్నడైనా ఫామ్‌హౌజ్ నుంచి బయటకు వచ్చి రైతులతో మాట్లాడారా? పంటలను పరిశీలించారా అని ప్రశ్నించారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా గురువారం రాత్రి రాజేంద్రనగర్‌లో నిర్వహించిన రోడ్ షోలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు.దేశంలో 70 ఏళ్లుగా అమలులో ఉన్న రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ తలపెట్టిందని, ఇదే వారి ఆఖరి అస్త్రమని



మిగతా 2లో..

### బీజేపీ, కాంగ్రెస్ తెలంగాణకు శత్రువులే.. వాటిని

# ఓడించాల్సిందే

సూర్యాపేట/ భువనగిరి : పదేండ్ల బీజేపీ పాలనలో ఏ వర్గానికి అయినా న్యాయం జరిగిందా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. సూర్యాపేట, భువనగిరిలో పోరు బాట పేరుతో నేడు నిర్వహించిన బస్‌యాత్ర సభలో ఆయన మాట్లాడుతూ, మేక్ ఇన్ ఇండియా, సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ వంటి పెద్ద పెద్ద నినాదాలు ఇచ్చారు.. వాటి వల్ల ఏమైనా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని భర్తీ చేయడానికి మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.

భేటీ బచావో - బేటీ పడావో అని నినాదమిచ్చారు.. మరి ఒక్క బేటీని



మిగతా 2లో..



# మోగిన నగారా!

**వరంగల్, నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ స్థానానికి ఉపఎన్నిక**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానం**

**మూడు ఉమ్మడి జిల్లాల్లో 4.63లక్షల గ్రాడ్యుయేట్ ఓటర్లు**

**ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న ఖరారు**

**బీఆర్ఎస్ నుంచి వాసుదేవరెడ్డి పేరు పరిశీలన**

**మళ్లీ గుజ్జుల వైపే బీజేపీ మొగ్గు!**

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ఉపఎన్నికకు నగారా మోగింది. ఈ మేరకు గురువారం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన పల్లా రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున జనగామ ఎమ్మెల్యేగా విజయం సాధించటంతో ఆతర్వాత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఖాళీ అయిన ఈ ఈ పట్టభద్రుల స్థానానికి నిబంధనల ప్రకారం జూన్ 8వ తేదీలోపు ఉపఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ఈ క్రమంలోనే ఇప్పటికే ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలోని గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు పూర్తవగా.. మొత్తం 4.63లక్షల మందితో ఓటరు జాబితాను సిద్ధం చేశారు. అయితే ఇందులో మహిళ ఓటర్ల కంటే పురుషులే అధికంగా ఉన్నారు. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం కోసం వ్యూహరచనలో ఉన్న రాజకీయ పార్టీలు పట్టభద్రుల స్థానంలోనూ పట్టు బిగించేందుకు కసరత్తు ముమ్మరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఇప్పటికే ప్రకటించగా, బీఆర్ఎస్, బీజేపీలు తమ అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తున్నాయి.

పల్లా రాజీనామాతో ఉప ఎన్నిక...

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2021 మార్చి 14న ఎన్నికలు నిర్వహించారు. ఆరేళ్ల పదవీకాలంతో జరిగిన ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. 2027 మార్చి 13వ తేదీ వరకు పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పదవీకాలం ఉన్నప్పటికి, గతేడాది డిసెంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా విజయం సాధించటంతో 2023 డిసెంబరు 9న తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో నిబంధనల ప్రకారం ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా ఆ గడువు జూన్ 8వ తేదీ వరకు ఉంది. ఈ నేపథ్యంలో గురువారం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే అభ్యర్థి

మిగతా 2లో..

### రోడ్డు ప్రమాదంలో

# ఆరుగురు మృతి



కోదాడ రూరల్, ఏప్రిల్ 25 : సూర్యాపేట జిల్లా కోదాడ శివారులో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన శ్రీకాంత్ హైదరాబాద్‌లోని మణికొండ ఫ్రెండ్స్ కాలనీలో ఉంటూ కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. గురువారం చిన్న కూతురు లావణ్య పుట్టిన రోజు ఉండటంతో తన కుటుంబంతోపాటు అత్తగారి కుటుంబ సభ్యులతో కలిసి పుట్టు వెంట్రుకలు తీయించేందుకు బుధవారం రాత్రి విజయవాడ దగ్గర గల

మిగతా 2లో..

### ఇందిరా ఆస్తి పోవద్దనే వారసత్వపు

# పన్ను రద్దు..

### ప్రధాని మోదీ సంచలన ఆరోపణలు



● 2లో

### తెలంగాణలో ముగిసిన

# నామినేషన్ల పర్వం

చివరిరోజు వెల్లువెత్తిన నామినేషన్లు

బండి, వెంకట్రామిరెడ్డి, మాధవిలత, ధర్మపురి, బాబు మోహన్ లు నామినేషన్లు

మల్కాజిగిరిలో ఏకంగా 101 నామినేషన్లు

తెలంగాణాలో ఇప్పటి వరకూ 572 నామినేషన్లు

● 2లో



# పరీక్ష ఫెయిల్

ఎనిమిది మంది విద్యార్థులు ఆత్మహత్య

ఇంటర్ ఫలితాల ఎఫెక్ట్..

ఫెయిల్ కావడంతో బలవన్మరణాలు

మరణించిన వారిలో ఏడుగురు బాలికలు ఒక బాలుడు..

● 2లో



### మైనార్టీలకు మోదీ ఎప్పుడూ

# వ్యతిరేకం కాదు..

**- మాజీ గవర్నర్ తమిళిసై**

చెన్నై: ప్రధాని మోదీ మైనార్టీలను వ్యతిరేకిస్తున్నారని కాంగ్రెస్ నేతృత్వం లోని ఇండియా కూటమి నేతలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణా



మిగతా 2లో..

# బీజేపీ, కాంగ్రెస్ తెలంగాణకు శత్రువులే.. వాటిని ఓడించాల్సిందే

అయినా బచాయించారా? ఒక్క బేటీ అయినా పడాయించారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడ చూసినా మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత, పేద మహిళలపై దాడులే జరుగుతున్నాయని అన్నారు. దేశ చరిత్రలో ఏనాడు కూడా పడిపోని విధంగా రూపాయి విలువ రూ.83కి పడిపోయిందని తెలిపారు. అంతర్జాతీయంగా ఇదీ భారతదేశ గౌరవం.. ఇది బీజేపీ పరిపాలన ఫలితమని అన్నారు

ఒక పార్టీ ఏమో దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుద్ది.. ఇంకో పార్టీ ఏమో ఏ ఊరికి వెళ్తే ఆ ఊరి దేవుడి మీద ఒట్లు పెట్టుకుంటుందని కేసీఆర్ విమర్శించారు. ఒకడేమో ఓట్లు.. ఒకడేమో ఒట్లు ఇదే రాష్ట్రంలో జరుగుతుందని విమర్శించారు. అద్భుతమైన యాదాద్రి దేవాలయాన్ని నిర్మించుకున్నాం.. కానీ ఏనాడైనా దాన్ని ఓట్ల కోసం వాడుకున్నామా? అని ప్రశ్నించారు. ఒకడొచ్చి బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అని కొంతమంది అంటున్నారని.. కానీ భువనగిరిలో ఏం జరిగిందని గుర్తుచేశారు. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయిపోయి.. బీఆర్ఎస్ చైర్మన్‌ను దించేశారని అప్పుడు కాంగ్రెస్ నుంచి చైర్మన్, బీజేపీ నుంచి వైఎస్ చైర్మన్ అయ్యారని చెప్పారు. మరి ఎవరికి ఎవరు బీ టీమ్ అని ప్రశ్నించారు.
ఇవాళ మోదీ ప్రభుత్వ హయాంలో రూపాయి విలువ పడిపోయింది.. మహిళలకు రక్షణ లేదు.. పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతుంది.. ఇలా అనేక సమస్యలు ఉంటే, అదేమీ లేదన్నట్టుగా.. అక్షింతలు కలపాలి.. తీర్థం పుచ్చుకోవాలి, ప్రసాదం తినాలి, ఊరేగింపులు తీయాలి అన్నట్టుగా బీజేపీ తీరు ఉందని విమర్శించారు. ఈ అక్షింతలు, ఈ పులిహోర, ఈ తీర్థాలు, కాషాయ జెండాల ఊరేగింపులు మన కడుపు నింపుతుందా? అని ప్రశ్నించారు. మన పొలాలకు నీళ్లను తీసుకొస్తుందా అని నిలదీశారు.
ప్రతి బోర్‌కు మీటర్ పెట్టాలని.. లేదంటే నిన్ను పడగొడతా, నీ ఎమ్మెల్యేలను కొంటా అన్నట్టుగా మోదీ ప్రభుత్వం వ్యవహరించిందని కేసీఆర్ గుర్తు చేశారు. నా తలకాయ తెగిబడ్డాసరే రాష్ట్ర ప్రజలకు కరెంటు కావాలి? మీటర్ పెట్టనని స్పష్టం చేశానని చెప్పారు. ' ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే ఏమంటారు.. మేం రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని చెప్పినా కూడా మాకే ఓటేసింద్రు.. అందుకే తెల్లారి నుంచే మీటర్లు పెడతారు' అని కేసీఆర్ అన్నారు. అందుకే రైతులు ఆలోచించుకోవాలని సూచించారు..

– %ూాంజవతీఱంవఎవత్ –
%మోదీ వచ్చి రాగానే ఏడు మండలాలను తీసుకెళ్లి ఏపీకి ఇచ్చేశారని కేసీఆర్ తెలిపారు. 400 మెగావాట్ల సీలేరు ప్రాజెక్టును తీసుకెళ్లి ఆంధ్రాకు అప్పజెప్పారని మండిపడ్డారు. మోదీ లేకుండా, బీజేపీ లేకుండా ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న తెలంగాణకు బ్రహ్మాండంగా లాభం జరిగేదని అన్నారు. తెలంగాణ భారీగా నష్టపడ్డదే బీజేపీ కేంద్ర ప్రభుత్వం వల్ల అని వ్యాఖ్యానించారు. మళ్లీ సిగ్గులేకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఆనాడు తప్పిపోయి ఓటేస్తే నలుగురు ఎంపీలుగా గెలిచారు. వీళ్లు ఒక్క రూపాయి పనైనా చేశారా? ఇప్పుడు గెలిపిస్తే ఏం చేస్తారని విమర్శించారు. ' మా వయసు మీరిపోతుంది.. ఈ తెలంగాణ మీది.. భవిష్యత్తు మీది.. ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపేది మీరు.. పార్లమెంటులో ఏం జరుగుతుంది? ఎవరు గెలిస్తే మనకు మేలు జరుగుతుందనేది యువకులు ఆలోచించాలని' చెప్పారు

తెలంగాణకు 1956 నుంచి ఇప్పటి వరకు మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ అని.. ఉన్న తెలంగాణను ఊడగొట్టి ముంచిందే ఈ కాంగ్రెస్ పార్టీ అని కల్వకుంట్ల చంద్రశేఖరరావు విమర్శించారు. '58 ఏళ్లు గోసపడ్డాం. భోనగిరి, ఆలేరు, జనగామ ప్రాంతం ఎంత గోసల ఉంటుండే. నీళ్ల వ్యాపారం ఉంటుండే. నీళ్లవ్యాపారాలు ఉంటుండే. బిందెలుపట్టుకొని మోసుడు ఉంటుండే. ఎన్ని బాధలు అనుభవించాం. వలసలు పోవడం, పట్నంపోవడం, ఆటోలు నడుపుకోవడం. మన వ్యవసాయాలను మూలకుపెట్టడం. ఇలా అనేక రకాల బాధలుపడ్డాం' అంటూ గత కాంగ్రెస్ పాలనను కేసీఆర్ గుర్తు చేశారు.

'ఆ నాడు ఎవరూ ధైర్యం చేయకపోయినా.. ఖచ్చితంగా తెలంగాణ లాభం జరగాలి. సొంత రాష్ట్రం కావాలి. బ్రహ్మాండంగా ఉండాలని నేను ఒక్కడినే పిడికెడు మందితో మిమ్మల్ని నమ్ముకొని ఉద్యమం ప్రారంభించాను. 15సంవత్సరాలు నిరాటంకంగా కొట్లాడి, చావునోట్లో తలకాయపెట్టి.. నిమ్స్ దవాఖానాలో నేను చచ్చిపోతనో.. బతుకుతనో అనే టైమ్ వరకు కొట్లాడితే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. మీరంతా పులుల్లా కొట్లాడితే.. ఆ నాడు తలవంచి తెలంగాణ ఇచ్చింది. ఆ తర్వాత మనకు అధికారం వచ్చింది. కులం, మతం, జాతి వివక్ష లేకుండా అన్నివర్గాలకు మేలు జరగాలని చాలామంచి కార్యక్రమాలు చేసుకున్నాం. నేను తెచ్చిన రాష్ట్రంలో నా ప్రజలను తల్లి కోడిలా పిల్లలను కాపాడుకున్నట్లు అందరినీ కాపాడినం' అన్నారు.

'రైతులకు సంవత్సరానికి ఎకరానికి రూ.10వేలు ఇచ్చి బ్రహ్మాండంగా రైతుబంధు కార్యక్రమాన్ని భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెచ్చిన గవర్నమెంట్ బీఆర్ఎస్ గవర్నమెంట్. ఒక సంవత్సరంలోనే చెడిపోయిన కరెంటును మంచిగ చేసి.. 24గంటలు కరెంటు ఇచ్చుకున్నాం. నీళ్లు ఇచ్చుకున్నాం. మన భువనగిరిలో బస్వాపూర్ ప్రాజెక్టును పూర్తి చేసుకున్నాం. నీళ్లు మీ అందరికీ వస్తయ్. ఆలేరు, భువనగిరి వస్తాయి. వడ్లు బ్రహ్మాండంగా మద్దతు ధర ఇచ్చి ఒక గింజకూడా లేకుండా కొనుగోలు కేంద్రాలు పెట్టి వడ్లు కొన్నాం. కొన్న వడ్ల పైసలు కూడా రైతులకు నేరుగా అకౌంట్లలో వేశాం' అన్నారు.

'ఇవాళ కాంగ్రెస్ ఏం చేసింది ? అడ్డగోలు హామీలు ఇచ్చింది. కేసీఆర్ రూ.10వేలు ఇస్తుండు కదా? మేం రూ.15వేలు ఇస్తాం. కేసీఆర్ లక్ష మాఫీ చేసిండు కదా? మేం రెండులక్షలు మాఫీ చేస్తమని చెప్పారా? రైతుబంధు అందరికీ వచ్చిందా ? రాలేదు కదా? అదికూడా ఉంటడో.. ఊడగొడుతరో తెలియడం లేదు. ఐదెకరాలకు, మూడెకరాలకు వేస్తామంటున్నరు నీ యబ్బ జాగీరు పోతుందా? నీ ముల్లె ఏమైనా పోతుందా? రైతులకు ఏమైనా బెంజ్ కారులు ఉన్నయా? రైతుల వద్ద ఏమైనా కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయా? ఐదెకరాలకే వేస్తామంటే.. ఆరు ఎకరాలు ఉన్నవారు ఎటుపోవాలి? ' అంటూ కేసీఆర్ కాంగ్రెస్ సర్కారుపై కేసీఆర్ మండిపడ్డారు.

రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే కొనే దిక్కులేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.'తడిసిపోయేకాడ తడిసిపోతుంది. ధర సరిగా ఇవ్వడం లేదు. మిల్లర్ల కమీషన్లు దొబ్బారు. వాళు కొనడానికి ముందుకురావడం లేదు. ఇలా కొనుగోళ్లను గోల్‌మాల్ చేశారు. నాలుగైదు నెలల కింద మంచిగా ఇంట్లో ఉండి కరెంటుపెట్టుకొని.. తెల్లారి పొలం చూసుకున్న రైతులు మళ్లీ పాములు, తేళ్లు కరువంగా రాత్రిపూట మోటార్లు పెట్టే దుర్మార్గ పాలన కాంగ్రెస్ తీసుకువచ్చింది. తొమ్మిదేళ్లు కరెంటు ఇచ్చిండు కదా కేసీఆర్. కేసీఆర్ పక్కకు జరుగంగనే కట్క బంద్ చేసినట్లుగా కరెంటు మాయమైతదా? ఈ మాత్రం వీళ్లకు చేతనైతలేదా వీళ్లకు. తొమ్మిదేళ్లు నడ్వనే నడిచే.. తొవ్వ పడనే పడే. పడ్డ తొవ్వలో నడువస్తలేదా? మరి వీళ్లను దద్దమ్మలు అనకపోతే ఏమనాలే?' అని ప్రశ్నించారు.

'తెలంగాణలో 2014కు ముందు రైతన్నలు ఆత్మహత్యలు చేసుకునేది. వలసలు పోయేవారు. మొత్తం బంద్ అయ్యేలా చేశాం. భగవంతుడి దయతో ఆత్మహత్యలు బందయ్యాయి. సంతోషపడ్డం మంచిగైంది తెలంగాణ అని. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినకాడి నుంచి రాత్రిపూట కరెంటుపెట్ట సచ్చిపోయినోళ్లు.. పొలం ఎండిపోతే గుండె ఆగి చనిపోయినోళ్లు 225 మంది చనిపోయారు. ముఖ్యమంత్రిగారూ పరామర్శించమంటే.. వాళ్ల కుటుంబాలను ఆదుకోమన్నాం. మనం ఉన్నప్పుడు దర్జాగా రైతుబీమా పెట్టాం. ఎవరైనా రైతు చనిపోతే వారంలోగా వాళ్ల ఇంటికి రూ.5లక్షల వచ్చినయ్. మీరు వెళ్లి పోయి సముదాయించండి అంటే.. ముఖ్యమంత్రి పోడు. మంత్రులు పోరు. ఎమ్మెల్యేలు పోరు. రైతులంటే మీకు కనిపించడం లేదు. అంత అగ్గువ అయిపోయారా? అంత అధ్వాన్నం అయిపోయారా?' అంటూ నిలదీశారు.

'ముఖ్యమంత్రి ఏమంటున్నడు.. 48 గంటల్లో పేర్లు పంపియ్.. నిజమే అయితే ఆదుకుంటా అన్నడు. నేను నాలుగు గంటల్లోనే పంపిన. ఫొటోలు, ఫోన్ నంబర్లతో సహా పంపాను. ఎవరూ పోలేదు. ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే ఎవరూ పోలేదు పరామర్శించలేదు. రైతులకు ఏం బాధ ఇది. నా రైతులకు ఈ బాధ. నేను మంచిగ చేసుకున్న తెలంగాణ. పంటలు మంచిగ పండిన తెలంగాణ ఎందుకు నాశనం కావాలి. ఇప్పుడు నా కండ్ల ముందటే ఎండిపోతే.. యుద్ధం చేయాలా? మరి ఏం చేయాలి? అందరి కలిసి పోరాడుదామా?' అని ప్రశ్నించగా.. పోరాడుదాం అంటూ జనం నినదించారు

## మైనార్టీలకు మోదీ ఎప్పుడూ

# వ్యతిరేకం కాదు..

మాజీ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన పేర్కొన్నారు. కోవై విమానాశ్రయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో తొలివిడత లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని, ఇందుకు ఎన్నికల కమిషన్‌ను అభినందించాలన్నారు. అయితే ఓటర్ల జాబితాలో లక్షలాది మంది పేర్లు లేవని, ఈ అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఓ బహిరంగసభలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరమేనని వ్యాఖ్యానించారని, ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రధానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. దేశంలో గృహిణుల సంక్షేమం కోసం దాదాపు 10 కోట్లకు పైగా ఉచిత గ్యాస్‌సిలిండర్లను కేంద్ర ప్రభుత్వం పంపిణి చేసిందని, అందులో సగానికి పైగా లబ్ధిపొందుతున్నది ఇస్లామీయులేనని చెప్పారు. దేశంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం సమానంగా భావిస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ మహిళా హక్కుల గురించి మాట్లాడుతున్నారని అయితే, ముస్లిం మహిళలు ఒంటరిగా హజ్ యాత్ర చేపట్టేందుకు ఆయన ఎటువంటి చర్యలు తీసుకోలేదని తమిళిసై విమర్శించారు.

## మోదీ మళ్ళీ అధికారంలోకి వస్తే

# రిజర్వేషన్‌లు రద్దు

తెలంగాణ ఆరోపించారు. కేసీఆర్, మోడీ పదేళ్లు అధికారంలో ఉన్నారని, అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. డిసెంబర్ 3న ప్రజలు కారును షెడ్డుకు పంపించారని, షెడ్డుకు పోయిన కారు తుప్పుపట్టి పోయిందని రేవంత్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లలో ఎప్పుడైనా ఫామ్‌హౌజ్ నుంచి బయటకు వచ్చారా? రైతులతో మాట్లాడారా పంటలను పరిశీలించారా ? అని సీఎం రేవంత్? నిలదీశారు. నాలుగు గంటలు టీవీలో మాట్లాడిన బీఆర్ఎస్ అధినేత అసెంబ్లీకి వచ్చి ఎందుకు సమాధానాలు చెప్పలేదని ప్రశ్నించారు.రైతుల ఆదాయం పెంచుతానన్న మోడీ.. వారికి ఖర్చులు పెంచారని ?ఆరోపించారు. నల్ల చట్టాలు తెచ్చి వేల మంది రైతుల ప్రాణాలు బలి తీసుకున్నారని మండిపడ్డారు. పార్లమెంటులో మూడొంతుల మెజార్టీ వస్తే, రిజర్వేషన్లు రద్దు చేయటమే ఆ పార్టీ అజెండా అని వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్ విధానాలు, అజెండానే మోడీ సర్కారు అమలు చేస్తోందని విమర్శించారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం నెరవేర్చలేదని మండిపడ్డారు.

## రోడ్డు ప్రమాదంలో

# ఆరుగురు మృతి

గుణదల మేరీమాత చర్చికి కారులో బయల్దేరారు.గురువారం తెల్లవారుజామున సుమారు 4.45 గంటల సమయంలో కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం శివారుకు చేరుకోగానే 65వ నంబర్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు వేగంగా వెళ్లి ఢీకొట్టింది. దీంతో శ్రీకాంత్ (32), ఆయన పెద్ద కూతురు లాస్య (4)తోపాటు ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం గోవిందాపురం–ఎల్ గ్రామానికి చెందిన మామ నల్లమల్ల రాంచందర్‌రావు (50), అత్త మాణిక్యమ్మ (45), బావమరిది కృష్ణంరాజు (26), కృష్ణంరాజు భార్య స్వర్ణకుమారి (23) అక్కడికక్కడే మరణించారు.శ్రీకాంత్ భార్య నాగమణి, చిన్న కూతురు లావణ్య, కృష్ణంరాజు కుమారులు కౌశిక్, కార్తీక్ గాయపడటంతో 108 అంబులెన్స్‌లో కోదాడ ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు ఖమ్మం తీసుకెళ్లారు. ఎస్పీ రాహుల్‌హెగ్డే ప్రమాద స్థలాన్ని పరిశీలించి, దవాఖానకు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. శ్రీకాంత్ బంధువు నందిగామ రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# మోగిన నగారా

2027 మార్చి వరకు పదవిలో కొనసాగనున్నారు.

గులాబీ కోటపై కాంగ్రెస్ నజర్

నల్లొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికల్లో కచ్చితంగా గెలువాలని కాంగ్రెస్ లక్ష్యం పెట్టుకుంది. శాసనమండలిలో కాంగ్రెసకు మెజార్టీ లేకపోవటంతో ప్రతి ఎమ్మెల్సీ ఎన్నిక ఆ పార్టీకి సవాల్‌గా మారింది. దీంతో నల్లొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టింది. 2007లో ఈ నియోజకవర్గం ఏర్పడగా, అప్పటి నుంచి జరిగిన మూడు ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించారు. దీంతో ఈసారి పక్కాగా పాగా వేయాలని కాంగ్రెస్ వ్యూహరచన చేస్తోంది. 2021 మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటి చేసిన రాములునాయక్ నామమాత్రపు పోటీ ఇచ్చారు. అయితే ఆ ఎన్నికల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన తీన్మార్ మల్లన్నను ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే తృతీయ స్థానంలో నిలిచిన ప్రొఫెసర్ కోదండరాం ప్రస్తుతం కాంగ్రెసకు మద్దతుగా ఉండటంతో ఈసారి ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో విజయం సాధిస్తామనే ధీమాతో కాంగ్రెస్ ఉంది. దీనికితోడు కాంగ్రెస్ పార్టీ ఈసారి భారీ ఎత్తున గ్రాడ్యుయేట్స్ ఓట్లను నమోదు చేసింది. తన నియోజకవర్గ పరిధిలో సాధ్యమైనంత వరకు ఎక్కువ సంఖ్యలో గ్రాడ్యుయేట్ ఓట్లను నమోదు చేయాలని ఎమ్మెల్యేకు పార్టీ టాస్క్ ఇచ్చింది. ఎమ్మెల్యేలు లేని చోట కీలక నేతలకు ఈ బాధ్యతలు అప్పగించింది. దీంతో పట్టభద్రుల ఓట్ల కోసం ఎమ్మెల్యేలు ప్రత్యేక క్యాంపులు కూడా నిర్వహించారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో దాదాపు ఎమ్మెల్యేలు కాంగ్రెసకు చెందినవారే అధికంగా ఉండటంతో గులాబీ కోటాలో పాగా వేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ఉంది.

ఎమ్మెల్సీ ఎన్నికపై పార్టీల కసరత్తు...

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు ప్రధాన పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. ఎంపీ ఎన్నికల హడావిడిలో ఉన్న పార్టీలకు ఎమ్మెల్సీ ఉపఎన్నిక సవాల్‌గా మారింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్నను అభ్యర్థిగా ప్రకటించింది. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన మల్లన్న స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓడిపోయారు. అప్పట్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన మల్లన్నకు బీసీ సామాజిక వర్గం నుంచి భారీగా ఓట్లు పోలయ్యాయి. అయితే ఈసారి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ రావటంతో మల్లన్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అలాగే గత మూడు పర్యాయాలు ఈ స్థానంలో పాగా వేసిన బీఆర్ఎస్ ఈసారి కూడా జెండా ఎగురవేయాలని ప్రయత్నాలు చేస్తోంది. కేయూ జాక్ నేత, తెలంగాణ ఉద్యమకారుడు కే.వాసుదేవరెడ్డిని బరిలో దించాలనే ఆలోచనలో పార్టీ ఉన్నట్టు సమాచారం. గత పదేళ్లు వికలాంగుల సంస్థ చైర్మన్‌గా పని చేసిన వాసుదేవరెడ్డి ఎమ్మెల్సీ స్థానంపై గురి పెట్టి ఓటరు నమోదు చేపట్టారు. మరోవైపు బీజేపీ నుంచి అభ్యర్థి ఎవరు అనేది చర్చనీయాశంగా మారింది. గత రెండు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇస్తారా లేదంటే కొత్త అభ్యర్థిని బరిలో దించుతారా అనేది చర్చనీయాంశంగా మారింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీకి బీజేపీకి చెందిన పది మందికి పైగా ఆశావహులు సిద్ధంగా ఉన్నారు. మొత్తానికి ఎమ్మెల్సీ ఉప ఎన్నికను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండటం, ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికల సందడి ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్సీ ఉపఎన్నిక రావడంతో రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ సాగనుందిలా..

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మే 2వ తేదీన ఉప ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. అదే రోజు నుంచి 9వ తేదీ వరకు నల్గొండ కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారు. 10వ తేదీన నామినేషన్ల పరిశీలన చేస్తారు. 13వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. 27వ తేదీ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్, జూన్ 5న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# పరీక్ష ఫెయిల్

ఇంటర్ ఫలితాలను బుధవారం విద్యాశాఖ కార్యదర్శి విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఫస్టియర్ లో 60.01 శాతం, సెకండియర్ లో 64.19 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షల్లో ఫెయిలైన కొందరు విద్యార్థులు మనస్థాపంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదల కాగా, నేటి ఉదయం వరకూ మొత్తం ఎనిమిది మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు.సంగారెడ్డి జిల్లా కొల్లూర్‌కు చెందిన సాయితేజ (17), అత్తాపూర్‌కు చెందిన హరిణి, అచ్చులాపూర్ గ్రామానికి చెందిన మైదం సాత్విక్, దొరగారి పల్లెకు చెందిన గట్టిక తేజస్విని, ముదిగొండకు చెందిన వాగదాని వైశాలి, చిలుకోడు గ్రామానికి చెందిన చిప్పా భార్గవి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. రంగారెడ్డిలో ఓ బాలిక కూడా ఫెయిల్ అయ్యాననే మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడింది. అలాగే భూపాలపల్లి జిల్లాలో ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు.ఈ ఆత్మహత్యలపై అధికారులు వెంటనే స్పందించారు.. ఫెయిల్ అయిన విద్యార్థులకు అండగా తల్లిదండ్రులు ఉండాలని కోరారు.. ఆత్మహత్య పరిష్కారం కాదని, సప్లిమెంటరీలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఒకసారి ఫెయిల్ అయినా మరోసారి తప్పక విజయం సాధిస్తారని అన్నారు.. ఆత్మహత్యలు చేసుకుంటూ కన్నవారికి కడుపుకోత మిగిలించవద్దని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో ముగిసిన

# నామినేషన్ల పర్వం

తెలంగాణాలో నామినేషన్ల పర్వం నేటితో ముగిసింది.. చివరి రోజైన నేడు నామినేషన్లు వెల్లువెత్తాయి.. ఆయా నియోకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు నామినేషన్ వేసే అభ్యర్థులతో కిటకిటలాడాయి.. ఇక తెలంగాణలో నేడు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కరీంనగర్ స్థానానికి, మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, హదరాబాద్ స్థానంలో బిజెపి అభ్యర్థి మాధవీ లత, నిజమాబాద్ బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్, వరంగల్ లో స్వతంత్ర అభ్యర్థిగా బాబు మోహన్ తో తో పాటు పలు నియోజకవర్గాలలో భారీ సంఖ్యలో నామినేషన్లు వేశారు. మల్కాజిగిరి లోక్ సభ స్థానానికి అత్యధిక సంఖ్యలో 101 నామినేషన్లు దాఖలు కాగా, మహబూబాబాద్ స్థానంలో అత్యల్పంగా 31 నామినేషన్లు వేశారు. లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసే నాటికి సుమారు 572 మంది అభ్యర్థులు పత్రాలు దాఖలు చేశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికకు 38 మంది నామినేషన్లు దాఖలు చేశారు.
నియోజకవర్గాల వారిగా దాఖలైన నామినేషన్లు:
ఆదిలాబాద్– 39భువనగిరి– 81చేవెళ్ల–59హైదరాబాద్–48కరీంనగర్–69ఖమ్మం–57మహబూబాబాద్–32మహబూబ్ నగర్–42మల్కాజిగిరి–101మెదక్–55
నాగర్ కర్నూల్–23నల్గొండ–85నిజామాబాద్–77పెద్దపల్లి–74సికింద్రాబాద్–60వరంగల్–62
జహీరాబాద్–41సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ బై పోల్ కు:38

## తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుంది : అమిత్ షా

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. సిద్దిపేటలో గురువారం నిర్వహించిన బీజేపీ విశాల జనసభలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 400కు పైగా స్థానాల్లో కమలాన్ని వికసింపజేయాలని కోరారు.
పదేండ్ల పాలనలో దేశంలోని ప్రధాన సమస్యలను బీజేపీ పరిష్కరించిందని అమిత్ షా తెలిపారు. దేశ ప్రజల చిరకాల స్వప్నం భవ్య రామమందిరం జరగకుండా కాంగ్రెస్ అనేక కుట్రలు చేసిందని ఆరోపించారు. రామ మందిరాన్ని నిర్మించి బాల రామున్ని ప్రతిష్ఠించామని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు చేసి కశ్మీర్ సమస్యను పరిష్కరించామని అన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారని అన్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ మజ్లిస్ పార్టీకి తొత్తుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ తీసుకొచ్చిన ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి.. వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వనున్నట్లు చెప్పారు.

## ఇందిరా ఆస్తి పోవద్దనే వారసత్వపు

# పన్ను రద్దు..

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆస్తి ప్రభుత్వానికి వెళ్లకూడదనే ఉద్దేశంతో వారసత్వపు పన్నును రాజీవ్ గాంధీ ప్రభుత్వం రద్దు చేసిందని ప్రధాని మోదీ సంచలన ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం మధ్యప్రదేశ్‌లోని మోరెనాలో జరిగిన ర్యాలీలో మాట్లాడారు.

భోపాల్: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆస్తి ప్రభుత్వానికి వెళ్లకూడదనే ఉద్దేశంతో వారసత్వపు పన్నును రాజీవ్ గాంధీ ప్రభుత్వం రద్దు చేసిందని ప్రధాని మోదీ సంచలన ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం మధ్యప్రదేశ్‌లోని మోరెనాలో జరిగిన ర్యాలీలో మాట్లాడారు.
1985లోనే రద్దు చేసిన వారసత్వపు పన్ను చట్టాన్ని మళ్లీ తీసుకురావాలని కాంగ్రెస్ నేతలు అనడం హాస్యాస్పదంగా ఉందని మోదీ ఎద్దేవా చేశారు. మతప్రాతిపదికన ప్రజలను విభజిస్తూ కాంగ్రెస్ దేశం చేతులు నరికివేసిందని ఆరోపించారు.

"1985లో తన తల్లి ఇందిరాగాంధీ మరణానంతరం ఆమె సంపద ప్రభుత్వానికి వెళ్లకుండా కాపాడేందుకు రాజీవ్ గాంధీ వారసత్వపు పన్ను, చరవాణి, స్థిరాస్తులపై విధించిన లెవీని రద్దు చేశారు. ఆ చట్టాన్ని మళ్లీ తెస్తే అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతారు. ప్రజల ఆస్తిపై ప్రభుత్వానికి ఎలాంటి హక్కు ఉండదు. కానీ కాంగ్రెస్ మాత్రం ప్రభుత్వానికి హక్కు ఉండాలని అంటోంది. ఆస్తి ప్రభుత్వానికి వెళ్లకుండా చట్టాన్ని రద్దు చేసి.. ఇప్పుడు అదే పార్టీ నేతలు మళ్లీ చట్టం కావాలని అంటున్నారు. అలాంటి పని బీజేపీ ఎన్నడూ చేయదు. ముస్లిం వర్గాల ఓటు బ్యాంకు కోసం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను కాంగ్రెస్ లాక్కోవాలని చూస్తోంది. మతపరమైన బుజ్జగింపుతో అధికారాన్ని చేజిక్కించుకోవాలనుకుంటోంది.

బీజేపీ ప్రభుత్వం ఎలాంటి వివక్ష లేకుండా 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందజేస్తోంది. ఏ ముస్లింకైనా రేషన్ అందలేదని ఎప్పుడైనా విన్నారా. రాజ్యాంగాన్ని రూపొందించినప్పుడు, ఉద్యోగాలలో రిజర్వేషన్లు, విద్య.. మత ప్రాతిపదికన ఇవ్వకూడదని నిర్ణయించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ మతపరమైన కోటాను వ్యతిరేకించారు. అయితే కాంగ్రెస్ దానిని బ్యాక్ డోర్ ద్వారా ఇచ్చి వెన్నుపోటు పొడిచింది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం చాలా మంది ముస్లింలను రహస్యంగా ఓబీసీ కేటగిరీలో చేర్చింది. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం చట్ట విరుద్ధం. రాజ్యాంగ విరుద్ధం. ఓబీసీల హక్కులను లాక్కోవడానికి కాంగ్రెస్ తమ అభిమాన ఓటు బ్యాంకును(ముస్లిం) బలోపేతం చేసేందుకు ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలనుకుంటోంది" అని మోదీ పేర్కొన్నారు.

ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా అమెరికాలో ప్రస్తుతం అమలవుతున్న వారసత్వ పన్ను విధానాన్ని మెచ్చుకున్నారు. అమెరికాలో తల్లిదండ్రుల మరణానంతరం వారసులు పొందే ఆస్తిపై ప్రభుత్వం పన్ను విధిస్తుంది. ఆస్తి విలువలో 55 శాతం ప్రభుత్వం తీసేసుకుంటుంది.

మిగతా 45 శాతం మాత్రమే వారసులకు దక్కుతుందని, సమాజం కోసం ఇలాంటి పన్ను వ్యవస్థలు అవసరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్‌పై దేశవ్యాప్తంగా దుమారం రేగుతోంది. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ కూడా పిట్రోడా వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు.



# బీజేపీ అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దు

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 25 అక్షరం న్యూస్/**

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని అధిక మెజార్టీతో గెలిపించాలి.మోడీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుండి తరిమికొట్టాలని బీజేపీ అబద్ధపు ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని ప్రభుత్వ సంస్థలను అమ్మే బీజేపీ కావాలా దేశ అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలే ఆలోచన చేయాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు సీనియర్ నాయకుడు గండి గిరి తోపాటు 30 కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేదలకు ఏడాదికి 100 రోజులు పని కల్పించాలని ఉపాధి హామీ చట్టం తీసుకచ్చిందని కానీ ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం కేవలం ఏడాదికి 42 రోజులె పని కల్పిస్తుంది అని మళ్ళీ కేంద్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి 100 రోజులు పని కల్పించడంతో పాటు గతంలో మాదిరిగానే పని ముట్లు అందిస్తామని ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు అందిస్తామని అన్నారు. మహిళలు, యువకులు, శ్రామికులు, రైతులతో పాటు ప్రతీ ఒక్కరికి సమన్యాయం అందించాలన్నదే రాహుల్ గాంధీ లక్ష్యం యువకుల బలిదానాలు చూసి సోనియామ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది.కానీ ఇచ్చిన తెలంగాణను కెసిఆర్ దుర్మార్గపు పాలనతో సర్వనాశనం చెశారు. కల్వకుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోచుకున్నారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని 10ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, ఆక్రమాలు తప్ప ఏమి లేదు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో 5న్యాయలతో ప్రజలకు న్యాయం జరుగుతుంది అసెంబ్లీ ఎన్నికలలో 6గ్యారంటీలు ఇచ్చామని ఇప్పటికే 5గ్యారంటీలను అమలు చేశామని రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అని అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి కృషి చేస్తామని మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, 16వ వార్డు అధ్యక్షులు బాణాల శ్రీనివాస్-ప్రసన్న, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంకిస మదన్ కుమార్ గౌడ్, పంబి వంశీకృష్ణ, మాజీ వార్డు మెంబర్ పేరం బాబురావు, దండెం రతన్ కుమార్, కోయ్యడి సంపత్, మైదం రాకేష్, మేడం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 25 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పెద్దపల్లి గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలను సాధించారు ఈ ఫలితాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని కీసర స్పందన బైపిసి విభాగంలో రాష్ట్రస్థాయి మార్కులతో 435/440 ప్రతిభను చాటింది మరియు మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బొద్దుల అజయ్ 457/470 బైరి హ్రిద్య 453/470 మరియు సిఈసి విభాగంలో ఆయేషా అల్మాస్ 439/500 మరియు ద్వితీయ సంవత్సరం సిఈసి విభాగంలో రాహుల్ రావు 967/1000 మరియు బైపిసి విభాగంలో ఈద లక్ష్మీప్రసన్న 938/1000 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది

## నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పశువైద్య దినోత్సవం



**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఏప్రిల్ 25(అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల మున్సిపాలిటీలోని పశువుల ఆసుపత్రి నందు " ప్రపంచ పశు వైద్య దినోత్సవ" కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది ఇట్టి కార్యక్రమంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ భారత దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అనుబంధ రంగాలైన పశు పౌల్ట్రీ మత్స్య సంపద వీటి అభివృద్ధిలో పశువైద్యుల కృషి ఎంతో ఉందని తెలియజేశారు ఆది నుండి మానవుని జీవన ప్రమాణాలు మెరుగుపడడంలో వ్యవసాయం తర్వాత పశుపోషణ ప్రాధాన్యత సంతరించుకుందని కానీ రానురాను పరిస్థితులు భిన్నంగా మారాయని తిరిగిఅలాంటి రోజులు రావాలని కోరుకుంటూ పశుపక్షాదులకు జంతుజాల ఆరోగ్య పరిస్థితులకు ఇబ్బందులు తలెత్తకుండా వాటికి వైద్య సేవలు అందిస్తున్న పశు వైద్యులు మరియు సిబ్బంది సేవలు వెలకట్టలేనివని అన్నారు నిజానికి భారతదేశానికి పల్లెటూర్లు పట్టుగొమ్మలని గ్రామాల్లో పశు సంపద పరిడవిల్లాలని తద్వారా రైతులకు దేశానికి ఆదాయం సమకూర్తుందని ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా పశువైద్యులను సముచిత రీతిలో సన్మానించడం బాధ్యతగా భావిస్తున్నామన్నారు కార్యక్రమంలో నేరేడుచర్ల డాక్టర్ ఎం శంకర్రావు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని పశువులకు పెంపుడు జంతువులకు వీటి వ్యాధి నివారణలో మా నైపుణ్యాలను ఉపయోగించి అభివృద్ధి చేయడంలో మా కృషి ఎంతైనా ఉందని తెలియజేశారు పెంచికల్ దిన్న వెటర్నరీ డాక్టర్ బానోతు రవి మాట్లాడుతూ పశు పోషణ తగ్గుతున్న ఈ కాలంలో రైతులందరూ బాధ్యతగా పశువులను ఎక్కువగా పెంపొందించాలని వారు కోరారు పూర్వ అధ్యక్షులు సుంకర కాంత్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం తో పాటు పశు సంపదను అభివృద్ధి చేసి ప్రతి కుటుంబానికి ప్రత్యామ్నాయ వనరులను కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం శంకర్రావు బి రవి గార్లను ఘనంగా సన్మానించి మెమొంటోల్లను బహుకరించడమైనది అదేవిధంగా పశువుల హాస్పిటల్ లో సహాయ సిబ్బంది అయినా రమ్య మరియు ఇస్మాయిల్ లకు మెమొంటలతో బహూకరించడమైనది ఈ ప్రపంచ పశువైద్య దినోత్సవ సందర్భంగా క్లబ్ సభ్యులందరూ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి క్లబ్ సభ్యులు ఎస్ కే యూసఫ్ చిత్రం విశ్వనాథ్ వల్లం శెట్ల రమేష్ బాబు మొదలగు వారు పాల్గొన్నారు

# సోషల్ మీడియాలో పోస్టులపై రామగుండము కమీషనరేట్ పోలీసుల నిఘా..

### -రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే జైలుకే:
### -పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్
### -సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ప్రారంభం





**జ్యోతి నగర్ ఏప్రిల్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవడం లో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ లో లిసోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పోలీస్ అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.....లి ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియా వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్‌గా చేసుకుని కొందరు, ఓ మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్‌గా చేసుకుని మరికొందరు పోస్టులు పెడుతున్నారు. ఓ వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందంటున్నారు. అలాంటి వారికి జైలు శిక్ష, జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని ఒకసారి ఆలోచించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. 24లి7 నిరంతరం సోషల్ మీడియా పోస్ట్ లపై నిరంతరం నిఘా ఉంటుంది. మత ఘర్షణల కలిగేలాగా,లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా, సోషల్ మీడియాలో మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని , లేనిపోని అబద్ధపు పుకార్లను సృష్టించి ఎవరైనా సోషల్ మీడియా లో పోస్టులు పెడితే వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది. కొందరు ఐపీ అడ్రస్ లు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి వారిని వదలిపెట్టం అని సిపి గారు హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకరమైన, చట్టవిరుద్ధమైన పోస్టులు పెట్టేవారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000 ప్రకారం చర్యలు తప్పవని సిపి గారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఇన్స్పెక్టర్ ముత్తి లింగయ్య , ఎస్ఐ రాజమణి, సిబ్బంది పాల్గొన్నారు.

## కంకర పరిచారు... రోలింగ్ మరిచారు... ఆ రోడ్డు పై వెళ్ళాలంటే సర్కస్ ఫీట్లే..



**మహబూబాబాద్ జిల్లా గంగారం ఏ(పిల్ 25(అక్షరం న్యూస్)**

మండలం లో గత బిఆర్ ఎస్ పార్టీ పరిపాలన లో ఎస్టీ ఎస్టేఎఫ్ నిధుల కింద గామాలను లింక్ చేసే లింక్ రోడ్ల ను విస్తరణ చేసేందుకు ప్రభుత్వం సుమారుగా కోట్ల రూపాయల ను వెచ్చించింది ఈపనులను దక్కించుకున్న గుత్తేదారుడు ఆపనులను గత అక్టోబర్ నెలలో ప్రారంభంచి పనులు మొదలు గా విధించారు పనులలో భాగంగా తిరుమల గండి మెయిన్ రోడ్ నుండి పుట్లలభూపతి రోడ్డు సుమారు రెండు కిలోమీటర్ల రోడ్డుకి కోట్ల రూపాయలు వెచ్చించినట్లు సమాచారం కంకర పోసి దానిని రోలింగ్ చేయకుండానే వదిలి వేయడంతో అటువైపు వెళ్ళే వాహనదారులు రైతులు కూలీలు పశువులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కంకర పోసి రోలింగ్ చేయాల్సిన సదరు కాంట్రాక్టర్ రోలింగ్ చేయకుండా తమకేమీ పట్టనట్లు గా వ్యవహరించడం పట్ల స్థానికులు సంబంధిత పర్య వేక్షణ అధికారుల పై స్పందించి పోసిన కంకర ను క్యూ రింగ్ చేసి రోలింగ్ తోచదును చేయాలని వేడుకుంటున్నారు పుట్లలభూపతి నుండి వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళే మార్గంలో రోడ్డు విస్తరణలో సదర్ కాంట్రాక్టర్ కంకర పోసి సుమారు ఆరు నెలలైనా రోడ్డు పోసిన కాంట్రాక్టర్ రోలింగ్ చేయకుండా ఉండడం వల్ల ఈ దారి పై నిత్యం వెళ్ళాలంటే వాహనదారులు సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తుందని అన్నారు కోంత మంది వాహనదారులు కంకర స్లిప్పయి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు వెంటనే పనులు చేయాలని వేడు కుంటున్నారు

## ఎన్టిపిసి లో ఒక లాడ్జ్ పై దాడి పేకాట ఆడుతున్న ఏడుగురు పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

### రూ.2,51,130/- నగదు, 7 మొబైల్స్, 4 బైక్‌లను,01 ఫోర్ వీలర్ స్వాధీనం

**జ్యోతి నగర్ ఏప్రిల్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఏన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి లోనీ జ్యోతి నగర్ లోని ఒక లాడ్జ్ లో డబ్బులు పందెం గా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం రాత్రి మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ సిబ్బందితో కలిసి లాడ్జి పైన రైడ్ చేయగా 07 గురు వ్యక్తులు, .2,51,130/- నగదు, 7 మొబైల్స్, 4 బైక్‌లను,01 ఫోర్ వీలర్ దొరికింది. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, ద్విచక్ర వాహనాలు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం ఏన్టీపీసీ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.

## కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న పాలకులు

### మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి
### బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /ఏప్రిల్ 25 అక్షరం న్యూస్/**

ఎన్నో కార్మిక వర్గ త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులతో మిలాకత్ అయి వారికి అనుకూలంగా చట్టాలను పార్లమెంటులో రూపొందించిందని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం కలిసి పోరాటం చేయాలని బి ఆర్ టి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజులి అన్నారు. మే 1న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో లిహమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణలి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజుకు 8 గంటల పని విధానం అమలు చేయాలని, కనీస వేతన చట్టం ఉండాలని కార్మిక హక్కుల కోసం పోరాటం చేయడానికి సమ్మె చేసుకునే హక్కు ఉండాలని పోరాటాలు చేసి చట్టాలను సాధించుకుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాటికి తిలోదకాలు ఇస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా చట్టాలను మార్పు చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు తెలంగాణలో కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తారీకున జీతాలు వస్తాయని చెప్పిన ప్రభుత్వం రెండు మూడు నెలలకు ఒకసారి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లకు వేతనాలు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లిహమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, నాయకులు గాండ్ల రాములు, బిక్షపతి, అనిల్, చంద్రమౌళి, కుమార్, తదితరులు పాల్గొన్నారు

## మాతృ సంస్థ కాంగ్రెస్ పార్టీలోకి ఈర్ల కొమురయ్య

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 25 అక్షరం న్యూస్**

హైదరాబాద్లోని గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి జగ్గారెడ్డి మరియు కోదండ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఈర్ల కొమురయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు



## ఈర్ల కొమురయ్య మరియు మాటూరి రవి చేరికలు అనుమతించం

### పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 25 అక్షరం న్యూస్**

గాంధీ భవన్ లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం రోజున చేరిన ఈర్ల కొమురయ్య, మాటూరి రవి లను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన పార్టీలోని అనుమతించడం లేదని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు వారు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ పూర్తిగా వ్యతిరేకిస్తూ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అలాగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఇతర పార్టీలకు మద్దతుగా ప్రచారం చేయడం జరిగిందని కావున వారి చేరికలు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ విరుద్ధం మరియు వారి చేరికలను కాంగ్రెస్ పార్టీ వాటిని మేము సమర్థించడం లేదని తేల్చి చెప్పారు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

## పెద్దపల్లి పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దాం... మక్కాన్సింగ్

**జ్యోతి నగర్ ఏప్రిల్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గం 8ఇన్ లైన్ కాలనీ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన పెద్దపెల్లి పార్లమెంటు అభ్యర్థి సన్నాహక సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు స్థానం అంటే గడ్డం వారి అడ్డ అని దివంగత నాయకులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి రాజకీయ వారసులు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణ ను మీ కుటుంబ సభ్యులుగా భావించి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించారో అదే విధంగా పెద్ద పెల్లి ఎంపీ అభ్యర్థిగా లిఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ బలపరిచిన పెద్ద పెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణనులి దేశంలోనే రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ తదితరులు పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులతో పాటు కార్పొరేటర్లు, అధ్యక్షులు ఆయా విభాగాల అధ్యక్షులు మహిళా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మోదీ 2 కోట్ల ఉద్యోగాలు ఏమాయె?

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
## నేత కార్మికుల కుటుంబాలకు తక్షణ సహాయంగా 50 వేలు

సిరిసిల్ల రూరల్/రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25

'ఆగస్టు 15న రుణమాఫీ చేస్తానని దేవుళ్ల మీద ఒట్టు పెట్టడం కాదు.రేవంత్‌రెడ్డికి నిజంగా దమ్ముంటే భార్యాపిల్లలపై ఒట్టు వేసి చెప్పాలి' అని సీఎంకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. అధికారంలోకి రావాలన్న ఆశతో కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించింద ని, మహిళలకు రూ.2,500,కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, రూ.2 లక్షల రుణమాఫీ, రూ.4 వేల పెన్షన్ వంటి హామీలు ఏమయ్యాయని నిలదీశారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, 150 రోజులు అవుతున్నా అంతా సున్నా అని ధ్వజమెత్తారు. గురువారం సిరిసిల్ల తెలంగాణభవన్‌లో ముస్తాబాద్, గంభీరావుపేట, తంగళ్లపల్లి మండలాల కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. లోక్‌సభ ఎన్నికలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సాయంత్రం 7 గంటలకు కోనరావుపేటలో బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి వినోద్‌కుమార్‌తో కలిసి రోడ్‌షోలో పాల్గొన్నారు. ఉపాధి లేక ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికులు అడిశర్ల సాయి, అంకారపు మల్లేశం కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని తక్షణ సాయంగా రూ.50 వేల చొప్పున అందజేశారు. రెండు రోజుల్లో మళ్లీ వస్తానని, నేతన్నలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడు తూ.. 'పాలిచ్చే బర్రెను అమ్ముకుని దున్నపోతును కొనుక్కున్నట్టు ఇప్పుడు తెలంగాణ ప్రజల పరిస్థితి ఉన్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రైతులు, నేతన్నల ఆత్మహత్యలు మళ్లీ పునరావృతమయ్యాయి. రైతుబంధు ఇప్పటికీ పడలేదు. జనవరి ఆసరా పింఛన్లు ఎగ్గొట్టిండు. రాబోయే రోజుల్లో రైతుబంధు ఎగ్గొట్టడని గ్యారెంటీ ఏంటి? కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం కాదు కదా.. తులం ఇనుము కూడా ఇవ్వదు' అని తెలిపారు.

నేతన్నల బతుకులు తలకిందులు

'సిరిసిల్లలో 2009లో శాసనసభ్యుడిగా ఎన్నికైన సందర్భంలో బాధాకరమైన పరిస్థితులు ఉండేవి. 2007లో కూడా వారంలో 8, 9 మంది నేతకార్మికులు వరుసగా ఆత్మహత్యలు చేసుకున్నరు. సిరిసిల్ల ఉరిసిల్లగా మారుతున్నదని చెప్పినా, కార్మికులు ఆర్తనాదాలు చేసినా అప్పటి కాంగ్రెస్ సర్కారు పట్టనట్టు వ్యవహరించింది.ఆనాడు కేసీఆరే పార్టీ నుంచి రూ.50లక్షలు పద్మశాలీలకు అందించి, సూక్ష్మరుణాలతో ఆదుకున్నారు' అని కేటీఆర్ గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క నేతన్న చనిపోకుండా, వారికి ధైర్యాన్ని ఇచ్చి, బ్రహ్మాండమైన పాలసీలు చేనేత మిత్ర, నేతన్నకు చేయూత, బతుకమ్మ చీరల ఆర్డర్లు, చేనేత బంధు, చేనేత బీమా పథకాలను తీసుకొచ్చి ఉపాధి కల్పించామని చెప్పారు. 'ఇప్పుడు చాలా దురదృష్టం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగునెలల్లో ముగ్గురు ఆత్మహత్యలు చేసుకున్నరు. ఇవాళ ఒకే రోజు సిరిసిల్లలో యువ నేతకార్మికుడు అడిచర్ల సాయి, తంగళ్లపల్లిలో నేతకార్మికుడు అంకారపు మల్లేశం ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే' అని మండిపడ్డారు. బాగా నడుస్తున్న పరిశ్రమను కేవలం కేసీఆర్, కేటీఆర్ నియోజకవర్గం అన్న కోపంతో రేవంత్‌రెడ్డి వేధించటం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి మేల్కొనాలని, పెండింగ్ బకాయిలు 24 గంటల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే నేతన్నల కోసం తాము రోడ్డెక్కుతామని హెచ్చరించారు.



# ఖమ్మంలో ఆర్ఆర్ఆర్ జోష్..

**మంత్రులు తుమ్మల పొంగులేటి ఎంపీ రేణుకా చౌదరి తో కలిసి నామినేషన్ కు ర్యాలీగా వందలాదిగా కదిలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**
**మద్దతు తెలిపిన వామపక్షాలు**





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 25/ అక్షరం న్యూస్ :/**

ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి నామినేషన్ సందర్భంగా ఖమ్మంలో గురువారం జోష్ నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారు అయ్యాక తొలిసారిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి ఖమ్మం రాగా ఖమ్మం కాంగ్రెస్ శ్రేణుల నుంచి రఘురాంరెడ్డికి కోలాట నృత్యాలు డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం లభించింది.
కాల్వొడ్డు నుంచి కలెక్టరేట్ కు ఆటో బైకులతో ప్రదర్శన తో
నగరంలోని కాల్వొడ్డు నయాబజార్ కళాశాల నుంచి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘురాంరెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి కాంగ్రెస్ శాసన సభ్యులు కొత్తగూడెం సీ పీ ఐ ఎమ్మెల్యే సాంబశివరావు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ తో కలిసి తో కలిసి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వచ్చారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు కార్లలో వందలాదిగా తరలి వచ్చారు. అనంతరం కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ కు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావేద్ మద్దినేని బేబీ స్వర్ణ కుమారి ముస్వా విజయ బాబు తుళ్ళూరి బ్రహ్మయ్య బొర్రా రాజశేఖర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా

**ఎన్నికల సాధారణ పరిశీలకులను స్వాగతించిన పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -25 అక్షరం న్యూస్**

సమీకృత జిల్లా కలెక్టరేట్ కు గురువారం విచ్చేసిన పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాకు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో స్వీకరిస్తున్న నామినేషన్ ల ప్రక్రియను పరిశీలించారు.రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఇతరులకు ఎన్నికల సంబంధించిన అంశాలపై సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాను ఎన్.టి.పి.సి. లోని ఎంప్లాయిస్ ట్రైనింగ్ సెంటర్ హాల్ - 2 నందు అన్ని పని దినాలలో ఉదయం 10 నుంచి 10.30 గంటల వరకు అందుబాటులో ఉంటారని, అదేవిధంగా 9652277194 ఫోన్ నెంబర్ నందు సాధారణ పరిశీలకులను సంప్రదించవచ్చని తెలిపారు.



# ప్రణాళికబద్ధంగా పూర్తి స్థాయిలో నాణ్యమైన ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ - 25 అక్షరం న్యూస్**

ప్రణాళికబద్ధంగా నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ముత్తారం మండలంలోని మచ్చుపేట, లక్కారం గ్రామాలలో, మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు, గంగాపురి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయాలని, దీనికోసం అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ బలపరిచిండంటే గడ్డం వంశీకృష్ణ పెద్దపెల్లి ఎంపీ గా గెలుపొందినట్లే

**పట్టువదలని విక్రమార్కుడు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ - గడ్డం వివేక్**



**జ్యోతి నగర్ ఏప్రిల్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపెల్లి గడ్డ, గడ్డం వారి అడ్డ వంశీకృష్ణను పెద్దపెల్లి ఎంపీగా రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించబోతున్నాం అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. బసంత్ నగర్ జిఎం గార్డెన్ లో జరిగిన పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో టిఆర్ఎస్ టీఆర్ఎస్ ను బొందపెట్టినట్టు దేశంలో బిజెపిని బొంద పెట్టే సమయం ఆసన్నమైందిశాసనసభ్యులు ఠాగూర్ మాఖాన్ సింగ్ అన్నారుకాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని నమ్మిన ప్రజలు, ప్రతి పౌరుడు భారత రాజ్యాంగ ప్రకారం తన ఓటుని వినియోగించుకొని తన హక్కును సాధించుకున్న రోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు ప్రజల మీద విశ్వాసంతో నమ్మకమైన పార్టీ అని కొన్ని పథకాలు అమలు చేయడం జరిగింది, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ చెప్పారుచెన్నూరు శాసన సభ్యులు వివేక్ మాట్లాడుతూఉపయోగపడనున్నది,అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతాన్ని టీ హబ్ గా, అలాగే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ గారి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి అభివృద్ధి చెందుతుందని అన్నారు రామగుండం నియోజకవర్గంలో కాక వెంకట స్వామి ప్రత్యేక అభిమానం ఉండేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులతో పాటు కార్పొరేటర్లు, సర్పంచులు మండల అధ్యక్షులు ఆయా విభాగాల అధ్యక్షులు మహిళా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కృష్ణవేణి వికాస్ టాపర్ల కు నాటి గురువు నేటి ఏసిపి మడత రమేష్ సర్ అభినందన!!

టాప్ స్కోర్ "లైఫ్ సక్సెస్"కి బెస్ట్ స్టెప్స్



**జ్యోతి నగర్ ఏప్రిల్ 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల టాపర్లకు నాటి గురువు నేటి ఏసిపి రమేష్ గురువారం అభినందన తెలిపారు. బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన మొదటి, ద్వితీయ సంవత్సరము టాపర్లను ఏసీపీ కార్యాలయంకు ఆహ్వానించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు ఏసిపి రమేష్ సర్ టాప్ స్కోర్ "లైఫ్ సక్సెస్"కి బెస్ట్ స్టెప్స్ అని తెలిపారు. కష్టపడి ఉజ్వల భవిష్యత్తును సాధించాలి అని సూచించారు. చదువు ద్వారానే ఫ్యూచర్ ఉంటుందని, సమాజ సేవ చేసే అవకాశం లభిస్తుంది అని తెలిపారు. చదువు నేర్పించే గురువుల మాట వింటూ బ్యూటిఫుల్ లైఫ్ సొంతం చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల కోసం శ్రమించిన కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్, డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్, ప్రిన్సిపాల్ వెంకన్న, తిరుపతిరెడ్డి, లెక్చరర్లు, తదితరులను ఏసిపి ఈ సందర్భంగా అభినందించారు.

# ఎన్టిపిసి రామగుండం ప్లాంట్ సందర్శించిన సింగరేణి సి అండ్ ఎండి బలరాం





**జ్యోతి నగర్ ఏప్రిల్ 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం బుధవారం రాత్రి ఎన్టిపిసి రామగుండం ప్లాంట్ సందర్శించారు. ఆయనకు రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ఘన స్వాగతం పలికారు. అనంతరం 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను సందర్శించి, భారతదేశంలోనే అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ నిర్మాణంలో ఎన్‌టీపీసీ రామగుండం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.
అనంతరం ఎన్‌టీపీసీ సీనియర్ అధికారులతో మాట్లాడిన ఆయన రామగుండం, తెలంగాణ ప్రాంతాల బొగ్గు అవసరాలు, సరఫరాల స్థితిగతులు, సమస్యలపై చర్చించారు. రామగుండం, తెలంగాణకు నిరంతరాయంగా బొగ్గు సరఫరాకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ఎస్ ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు

**- బై.పి.సి నుంచి రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంక్ నేహా ఫిర్దోస్ 440 మార్కులకు గాను 437మార్కులు**
**-ఎంపీసీ విభాగం నుంచి రాష్ట్ర స్థాయిలో 3వ,ర్యాంక్ కొట్టే నికిత 470 మార్కులు గాను 467 మార్కులు**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/ఏప్రిల్ 25/అక్షరం న్యూస్ :**

తెలంగాణ ప్రకటించిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ ఫలితాలలో కొత్తగూడెం కి చెందిన ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో బై.పి.సి నుంచి నేహా ఫిర్దోస్ 440 మార్కులు గాను 437మార్కులుస్టేట్ సెకండ్ ర్యాంక్, ఎంపీసీ విభాగం నుంచి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 3వ,ర్యాంక్ కొట్టే నికిత 470 మార్కులు గాను 467 మార్కులు సాధించారు. అలాగే ఏం.పి.సి విభాగంలో కోమల్ 466,రవ్వ లిఖిత 465,మను శ్రీ 461,హిమ మాధురి 461,అమృత వర్షిని 456,నిషిత 456,బట్టు సంజన 453, బై.పిసి విభాగంలో ఫాతిమా426, చైతన్య నందిని 423, అస్రా 422, భవాని 420,మార్కులు సాధించి మెరుగైన ఫలితాలతో కళాశాలలో విజయ డంక మ్రోగించారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విధ్యార్ధినులను జోనల్ ఇంచార్జ్ సతీష్, కళాశాల ప్రిన్సిపల్ అశోక్ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం బ్రాంచ్ స్థాపించిన మూడు సంవత్సరాల్లోనే మా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కైవసం చేసుకున్నారని తెలిపారు ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు వరదా రెడ్డి , డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలేజీ బ్రాంచ్ స్థాపించిన మూడు సంవత్సరాల్లోనే విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, వారికి వారి పేరెంట్స్ కి అభినందనలు తెలియజేశారు. అలాగే కొత్తగూడెం ఎస్సార్ కళాశాల యొక్క అధ్యాపక బృందాన్ని, అధ్యాపకేతర బృందాన్ని ప్రిన్సిపల్ ని,జోనల్ ఇన్చార్జిని అభినందించి,రానున్న రోజుల్లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జోనల్ ఇంచార్జ్ సతీష్, ప్రిన్సిపల్ మాచర్ల అశోక్ వైస్ ప్రిన్సిపల్ రాజేష్ ఖన్నా టీచింగ్ స్టాఫ్ శ్రీనివాస్,కరుణాకర్, పరంజ్యోతి రాజు, నరసారెడ్డి, మాధవరెడ్డి,హుస్సేన్, యాకోబ్ భాష, పిటి రమేష్, బాలకృష్ణ, నాన్ టీచింగ్ సిబ్బంది షకీల్, ప్రేమ్,రాధిక,స్రవంతి, ప్రమీల, సౌజన్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..



# పంచాయితీల్లో గాడి తప్పిన పాలన...

## బండి సంజయ్ ఎంపీ నామినేషన్ కి తరలిన కొలిమికుంట బీజేపీ శ్రేణులు



కొలిమికుంట ఎంపీటీసీ తోట కోటేష్ ఆధ్వర్యంలో తరలిన కొలిమికుంట బీజేపీ శ్రేణులు

చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్ )

గురువారం రోజున బండి సంజయ్ బీజేపీ ఎంపీ అభ్యర్తిగా నామినేషన్ కి బైక్ ర్యాలీగ కొలిమికుంట బీజేపీ నాయకులు కొలిమికుంట ఎంపీటీసీ తోట కోటేశ్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు కంకణల సాయివరుణ్ ,కైరి రామకృష్ణ నాయకులు ఉరడి విఠల్, కంకణల సుధాకర్ రెడ్డి,వెల్మారెడ్డి మహేందర్ రెడ్డి, నెల్లి అనిల్ ., మల్యాల మధు, బీజేపీ .కార్యకర్తలు కరీంనగర్ కి బయలుదేరి నామినేషన్ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ అభ్యర్తిగా బండి సంజయ్ కి ఓటు వేసి గెలిపుంచాలని, అలాగే బండి సంజయ్ గెలువు ఎప్పుడో నిర్ణయం అయిందని అన్నారు.

## దీపికా వివాహానికి అండగా నిలిచిన జమాఅతే ఇస్లామి హింద్

**దీపికా పెళ్లికి అవసరమైన నూతన వస్త్రాలు, వంట సామాగ్రిని వితరణ**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఏప్రిల్.26/ అక్షరం న్యూస్‌బీ పంజాబ్ గడ్డ నివాసి అయిన లేటు మదనయ్య కుమార్తె దీపికా వివాహమునకు అండగా నిలిచిన జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు. మదనయ్య మరణం అనంతరం నిరుపేద స్థితిలో ఉన్న కుటుంబానికి చెందిన దీపికా కు పెళ్లి కుదరడంతో పెళ్లి తంతు జరిపించేందుకు కావాల్సిన వస్తువులు లేక పోవడంతో అయోమయ స్థితిలో ఉన్న సందర్భంలో జమాఅతే ఇస్లామి హింద్ సభ్యులు దీపికా కుటుంబానికి మేమున్నామంటూ ముందుకు వచ్చి దీపికా పెళ్లికి అవసరమైన నూతన వస్త్రాలు, వంట సామాగ్రిని వితరణ చేసి తమ స్నేహాభావాన్ని చాటుకున్నారు. పేదరికంతో బాధపడుతున్న కుటుంబానికి మేమున్నామంటూ జమాఅతే ఇస్లామీ హింద్ ముందుకు వచ్చి పెళ్లికి అవసరమైన నూతన వస్త్రాలు, వంట సామాగ్రిని వితరణ చేసినందుకు బస్తి పెద్దలు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తతం చేశారు. ఈ కార్యక్రమంలో జామాఅతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు అబ్దుల్ బాసిద్, ఇమామ్ షరీఫ్, ఫయాజ్, నశ్ర, ఫాతిమా, జిల్లా మహిళ అధ్యక్షురాలు పర్వీన్ మహమ్మద్ ముస్తఫా, రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ముస్తఫా, కె. వెంకటయ్య, లక్ష్మి, రాయల శ్రీనివాస్, కృషి, తమ వంతు సహాయం చేశారు.

## చొప్పదండి లోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేసిన బీఆర్ఎస్ నాయకులు



చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మునిసిపల్ పరిధి లోని 1వ,2వ, 3వ,4వ,5వ,10వ,11వ, 12వ,13వ వార్డ్ లల్లో గురువారం రోజు ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా నిలబడిన బోయినపల్లి వినోద్ కుమార్ ని బారీ మెజారిటీ తో గెలిపించి తెలంగాణా వాదాన్ని నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ల కౌన్సిలర్ లు,,ఇన్చార్జి లు, డాక్టర్అమిత్, భూపతి రెడ్డి,,లు, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరెల్లి చంద్రశేఖర్ గౌడ్,రెండవ వార్డు కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

**పట్టించుకోని ప్రత్యేకాధికారులు...**

**కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ కరువు...**

**పారిశుద్ధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం...**



మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 25/అక్షరం న్యూస్:-పంచాయితీల్లో పాలన గాడి తప్పింది.అడిగేవారు లేకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారింది. పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై అజమాయిషి లోపించింది.పారిశుద్ధ్యం నిర్వహణ గతి తప్పింది. ప్రత్యేక అధికారులు తమకు అప్పగించిన అదనపు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదు.జిల్లా అధికారులు మాత్రం అంతా బాగానే ఉందని కొసమెరుపు.కేసముద్రం మండలంలో నెలకొన్న పరిస్థితి పై ప్రత్యేక కథనం.. ఉమ్మడి కేసముద్రం మండలంలో 40 గ్రామపంచాయతీలున్నాయి. సర్పంచుల పదవీకాలం గత జనవరి నెలాఖరుతో ముగిసిపోయింది.ఫిబ్రవరి ఒకటో తారీఖు నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఎంపీడీవోలు,తహసీల్దారులు,వ్యవసాయాధికారులు, మండల పంచాయతీ అధికారులు,ఇతర అధికారులకు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమించారు.కాగా సదరు అధికారులు సొంత శాఖకు సంబంధించిన పని ఒత్తిడితోనే గడిచిపోతుండగా పంచాయతీల్లో పాలనపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు.ఎప్పుడో ఒకసారి పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి వస్తున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ లోపిస్తుందని చెప్పవచ్చు.మండల వ్యాప్తంగా పనిచేస్తున్న కార్యదర్శులు అధిక శాతం స్థానికంగా ఉండటం లేదు.ఇతర ప్రాంతాల నుంచి తాము పనిచేసే పంచాయతీలకు రాకపోకలు సాగిస్తుంటారు.దీంతో ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి నెలకొంది.కొందరు కార్యదర్శులు ఇష్టానుసారం విధులకు హాజరవుతున్నారు.సర్పంచులు ఉన్న సమయంలో కార్యదర్శుల పనితీరుకు ఇప్పుడు తేడా కనిపిస్తుందని పలు గ్రామాల ప్రజలు తెలిపారు.అడిగేవారు లేరన్న భావనతో కార్యదర్శులు సమావేశాలు కార్యాలయ పనుల పేరుతో అందుబాటులో ఉండటం లేదని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.పర్యవేక్షణ లోపించడంతోనే ఈ పరిస్థితి నెలకొందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ప్రత్యేక అధికారులు కనీసం రెండు మూడు రోజులకు ఒకసారి కూడా తమకు అప్పగించిన పంచాయతీలకు వెళ్లడం లేదన్నది కాదనలేని వాస్తవం.పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోవడంతో కంపు కొడుతున్నాయి.కొన్నిచోట్ల కాలువలు చెత్త చెదారం పిచ్చి మొక్కలతో నిండి ఉనికి కోల్పోతున్నాయి. డ్రైనేజీల్లో ఎక్కడికక్కడ నిలిచిపోతున్న మురికి నీరు నివాసాల మధ్య మురికి గుంతలు దర్శనమిస్తున్నాయి.మండలంలోని అధిక పంచాయతీల్లో ఇలాంటి సమస్య నెలకొంది.పారిశుద్ధ్య సమస్యతో దోమల బెడద పెరుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీలను శుభ్రపరచడం ఎప్పుడో ఒకసారి ఉంటుందని పలు గ్రామాల ప్రజలు తెలిపారు.గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులకు సంబంధించి డైలీ శానిటేషన్ రిపోర్టు నమోదు చేయాల్సి ఉన్న ప్రహసనంగా మారిందని విమర్శలున్నాయి.మండలంలో కార్యదర్శుల పనితీరును పరిశీలించేందుకు ఎంపీఓ ఉన్న ప్రశ్నార్థకంగానే మారుతుంది.మరి ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలపై దృష్టి పెట్టి కార్యదర్శుల పనితీరును పరిశీలిస్తారా లేదా చూసి చూడనట్లు వదిలేసి వెళ్తారో వేచి చూడాల్సిందే మరి...

## చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ జాతీయ స్థాయి హ్యాకథాన్




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 25/ అక్షరం న్యూస్ : చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మైక్రోసాఫ్ట్, బైట్ ఎక్స్ ఎల్ సహకారంతో 24 గంటల హ్యాకథాన్ అయిన హ్యాక్ ఎక్స్ సెలేరట ఈ నెల 26, 27 వ తేదీలలో జరుగుతాయిని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సివి నరసింహులు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో పోటీపడతారని, మొత్తం రూ.2,75,000, ఇందులో మొదటి బహుమతికి రూ.1,50,000, రూ.75,000, రెండవ బహుమతి, మరియు మూడవ బహుమతికి రూ. 50,000, ప్రకటించినట్టు తెలిపారు. వాస్తవానికి 138 రిజిస్ట్రేషన్‌లను చేసుకున్నారు కానీ ఖచ్చితమైన మూల్యాంకనం తర్వాత ముందే నిర్వచించిన రూబ్రిక్స్ ఆధారంగా, జ్యూరీ తదుపరి జట్టుకు వెళ్లేందుకు 51 జట్లను షార్ట్‌లిస్ట్ చేసిందన్నారు. ఈ కార్యక్రమం రేపు ప్రారంభోత్సవ వేడుకతో ప్రారంభమవుతుందన్నారు. గౌరవ అతిథిగా మైక్రోసాఫ్ట్‌కి చెందిన ప్రిన్సిపల్ ప్రొడక్ట్ మేనేజర్ మణిదీప్ బిక్కిన, బైట్ ఎక్స్ ఎల్ సహ వ్యవస్థాపకుడు చరణ్ తాడేపల్లి విచేస్తున్నారని తెలిపారు.

## ఇంటర్ ఫెయిల్ అయిన బాధతో ఓ విద్యార్థిని ఆత్మహత్య



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 25/ అక్షరం న్యూస్ : ఇంటర్ ఫెయిల్ అయిన బాధతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్‌గూడకు చెందిన హరిణి ఇంటర్ బైపిసి మొదటి సంవత్సరం చదువుతుంది. బుధవారం వెలువడిన ఫలితాల్లో ఆమె ఓ సబ్జెక్టు ఫెయిల్ అయింది. దీంతో మనోవేదనకు గురైన ఆమె ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వట్టినాగులపల్లిలో అక్రమ నీటి వ్యాపారాన్ని అడ్డుకునేదెవరు

### - వట్టినాగులపల్లి ఉపాధ్యక్షులు బక్కని సాయి





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 25/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో అక్రమ నీటి దందాకు రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారంటూ వట్టినాగులపల్లి ఉపాధ్యక్షులు బక్కనిసాయి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో ఇటీవల అక్రమ నీటి వ్యాపారం చేస్తున్న వ్యాపారాలపై దాడులు చేసి సీజ్ చేశారన్నారు. అయినా నేటికీ గ్రామంలో నీటి దందా అక్రమంగా కొనసాగుతుందని అన్నారు. అధికారులు సీజ్ చేసినా వాటిని అలాగే కొనసాగిస్తున్నారంటే వారికి ఎవరు సహకరిస్తున్నారని ప్రశ్నించారు. నీటి వ్యాపారం కారణంగా స్థానికంగా నీటి ఎద్దడి ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా ప్రజలు వినియోగించుకోవడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నీటివ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని బక్కనిసాయి కుమార్ కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం రామగుండంలో మక్కాన్సింగ్ విశేష కృషి



జ్యోతి నగర్ ఏప్రిల్ 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీ గెలుపు కోసం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ విస్తృతంగా పర్యటిస్తున్నారు ఒక్క రోజులోనే నాలుగు సభల్లో పాల్గొంటూ విస్తృత ప్రచార కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు గురువారం రాత్రి అంతర్గంలో ఎన్నికల ప్రచార సభ నిర్వహించి మక్కాన్సింగ్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీ గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కూడా సభలో పాల్గొన్నారు గురువారం ఎన్టిపిసిలు లేబర్ గేట్ మీటింగ్ 8 లైన్ కాలనీలో సమావేశం అనంతరం బసంత్ నగర్ లో మీటింగ్ రాత్రి అంతర్గంలో ఇలా వరుస సమావేశాల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆశ్చర్యపరుస్తున్నారు రాజ్ ఠాకూర్ తన ఎన్నిక కోసం ఎంత కష్టపడ్డాడు అంతకన్నా ఎక్కువ పార్లమెంటు అభ్యర్థి కోసం కష్టపడడం చూస్తే పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ తన కుమారుడు గెలుపు కోసం మక్కాన్సింగ్ పడుతున్న శ్రమ కష్టం చూసి సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోతున్నారు. గడ్డం వంశీ సైతం తనకు అన్న లభించాడని చెప్పుకుంటున్నారు

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలి : నోడల్ ఆఫీసర్ శరత్‌చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 25/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్‌తో గురువారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని నక్షత్ర విల్లాలో రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు, అసోసియేషన్ వారు తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అసోసియేషన్ లో 100 శాతం ఓటింగ్ జరిగేలా కృషిచేయాలని కోరారు. అనంతరం అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కమీషనర్ సుమన్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్, నరేష్, అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



## దేవుడు గుడిలో ఉండాలి..భక్తి గుండెల్లో ఉండాలి

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**



శంకరపట్నం/కరీంనగర్/ఏప్రిల్ 25(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండల కేంద్రంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు రోడ్ షో కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ రోడ్ షోకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ రోడ్ షో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో పార్లమెంట్ సభ్యుడిగా గెలుపు ఓటమినలకు అతీతంగా 100 సార్లు శంకరపట్నం మండల కేంద్రానికి వచ్చానన్నారు. శంకరపట్నం మండల కేంద్రానికి ఎన్నిసార్లు వచ్చావని బండి సంజయ్ని అంబేద్కర్ సాక్షిగా చర్చ సిద్ధమని సంజయ్ని సవాల్ చేశారు. పది సంవత్సరాల క్రితం శ్రీరామనవమి ఎలా చేశారో! కేంద్ర ప్రభుత్వం వచ్చాక కూడా అలాగే చేస్తారని అన్నారు. దేవుడు గుళ్లో ఉండాలి,భక్తి గుండెల్లో ఉండాలి అన్నారు. మహిళా సంఘాలను ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం అరవై రోజుల్లో నల్లధనాన్ని వెనక్కి తీసుకు వచ్చి ప్రతి పేద కుటుంబానికి అందిస్తారని దొంగ హామీలతో ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజాధనాన్ని అదాని,అంబానీలకు అందిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని, కేంద్రంలో కూడా రానున్నది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. రాజేందర్ మాట్లాడుతూ.. 10 సంవత్సరాలలో బండి సంజయ్ దేవాలయాలు,దేవుడు తప్ప చేసిందేమి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం..... కేసు నమోదు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 25/అక్షరం న్యూస్: బాలిక అదృశ్యం కావడం తో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారె డ్డి పోలీస్ స్టేషన్లో గురువారం కేసు నమోద యింది ఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ బొజ్జ మహే ష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని మాచాపూర్ గ్రామానికి చెందిన చాకలి ప్రవళిక బుధవారం షాపుకు వెళ్లి వస్తానన చెప్పి తిరిగి ఇంటికి రాకపోవడం తో కుటుంబ సభ్యులు అన్నిచోట్ల వెతికినా ఫలితం లేకపోయింది దీంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## దీపాదాస్ మున్షీ ని కలిసిన రఘు రాం రెడ్డి..



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

హైదరాబాద్:కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ ని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి బుధవారం రాత్రి హైదరాబాద్ లో కలిశారు. తన తండ్రి, మాజీ ఎంపీ రామ సహాయం సురేందర్ రెడ్డి తో కలిసి వెళ్లి పుష్పగుచ్ఛ%శీ% అందజేసి.. తన పేరు ప్రకటనపై కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రఘురాం రెడ్డికాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపికకు సహకరించినందుకు కృతజ్ఞతలు..

## రఘురాం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్..



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం: నగరంలోని ఐదో డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ సలవాది వెంకన్న కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. గురువారం రాత్రి ట్యాంక్ బండి వద్ద కాంగ్రెస్ కండువా కప్పి రఘురాం రెడ్డి ఆహ్వానించారు. ఇంకా పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ బీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు బొల్లి రాములు తదితరులు ఉన్నారు.

## రాముడి పేరు చెప్పకుండా ఓట్లు అడిగే దమ్ము బిజెపికి లేదు: మంత్రి పొన్నం

**- అయోధ్య లో రామునికి పట్టాభిషేకం జరగక ముందే అందరికీ అక్షింతలు పంచుతూ ఓట్లు అడుక్కోవడం బిజెపి నైజాం**



కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజెందర్ మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లితో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..... గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులతో దౌర్జన్యం చేపించే పరిస్థితిని ప్రజలు విసుగెత్తి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అదికారం అప్పజెప్పారని అన్నారు. గతంలో ఎంపీగా పనిచేసిన తనను హుస్నాబాద్ ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపిస్తే ప్రభుత్వం మంత్రిగా అవకాశం ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే ఖజానాలో పైసలు లేకున్నా కాంగ్రెస్ పార్టీకీ పరిపాలించే శక్తి ఉందని అధికారంలోకి వచ్చిన 48గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రవేశపెట్టామని దీంతో పాటు ఉచిత విద్యుత్,500రూపాయలకే గ్యాస్ లాంటి పథకాలను ప్రవేశపెట్టామని, ఖజానాను ఖాళీ చేసిందే కాక ఇచ్చిన హామీలు ఎలా నెరవేరుస్తారని మాజీ హరీష్ రావు సిఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరాడని, ఆగస్టు 15వ తేది వరకు రైతు రుణమాఫీని పక్కా అమలు చేస్తామని సవాల్ కు ధీటుగా సమాధానం ఇచ్చారు. తెలంగాణ ఏర్పడే నాటికి తెలంగాణ అప్పు అరవై వేల కోట్లని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు చేసిందని చదువుకున్నోల్లు ఒక్కసారి ఈ విషయాన్ని ఆలోచించాలని కోరారు. పదేండ్ల నుండి కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి మతాల మధ్య మనుషుల చిచ్చు పెట్టి రాజకీయం చేసిందని బండి సంజయ్ ఎంపీగా గెలిచి దేవుళ్ళు,దయ్యాలు అనుకుంటూ తిరిగాడే తప్పు ప్రజలకు చేసిందేమీ లేదని ప్రజలు గుర్తించాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో వెలిచాల జగపతి రావు గతంలో కాంగ్రెస్ ప్రజలకు చేసిన సేవలను గుర్తించి అధిష్టానం కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా జగపతి రావు కుమారుడు రాజేందర్ రావుకు అవకాశం కల్పించి టికెట్ కేటాయించిందని కావున కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ప్రజలకు చేరాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉండాలని కోరుతూ రాజేందర్ రావును ఎంపీగా అదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతం నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ పాలనకు ఆకర్షితులై స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆద్వర్యంలో వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ లో చేరగా మంత్రి పొన్నం వారికి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మనపల్లి శ్రీనివాసరావు మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి, ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావును గజమాలతో సత్కరించారు.

# బిజెపి పార్టీలో చేరిన ఎంపీటీసీ చల్లా తిరుమలదేవి నాగులు దంపతులు...

**బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చిన బిజెపి ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద్ రావు...**



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు క్యాంపు కార్యాలయం ఖమ్మం లో తల్లాడ మండల స్వతంత్ర ఎంపీటీసీ చల్లా తిరుమలదేవి నాగులు దంపతులు, మరియు వారి అనుచరులు చల్లా నవీన్, చల్లా రాము, చల్లా వెంకట్, చల్లా రాము కుమార్, కిరణ్, ప్రవీణ్, ఇతర నాయకులు ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు , జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ వారిని సాధనంగా ఆహ్వానించి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .వారు నేటి నుంచి మన భాజాపా కుటుంబ సభ్యులని తెలిపారు. ఈ సందర్బంగా ఎంపిటీసీ తిరుమలదేవి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అవినీతి లేకుండా

పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కుల మతాలకు అతీతంగా, పేద బడుగు బలహీనవర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. దేశంలో నరేంద్రమోదీ , ఖమ్మం లో తాండ్ర వినోద్ రావు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని భావించి బీజేపీలో చేరినామని వారు తెలిపారు. బాజాప అభ్యర్థి అయిన తాండ్ర వినోద రావు గెలుపు ఖాయమని ఆ గెలుపు వలన ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి చెందడం ఖాయమని ఆ విధంగా మేము పేదలకు ఆ అభివృద్ధి ఫలాలు అందించాలని,అభివృద్ధి దిశలోనే మా పయనం కొనసాగించాలని మేము తాండ్ర వినోద్ రావు సమక్షంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం భారతీయ జనతా పార్టీలో చేరినామని తెలిపారు . పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారు మాట్లాడుతూ జిల్లాలో భారీ చేరికలతో ప్రజలు చేరుతున్నారని ఇది కేవలం దేశంలో నరేంద్ర మోడీ గారి అభివృద్ధి చూసి మా ప్రాంత అభివృద్ధికి కూడా తోడ్పడాలని ఉద్దేశంతో ఈ చేరికలు జరుగుతున్నాయని ఖమ్మం ఖిలాపై కాషాయపు జెండా ఎగురవేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ గెలిసి మోడీకి బహుమతి ఇస్తామని అన్నారు. తల్లాడ మండలం లోని స్వతంత్ర ఎంపీటీసీ తిరుమల దేవి చేరిక అందుకు నిదర్శనమని తెలిపారు. వారికి అనుచరులను సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఏ వాడకు వెళ్ళినా ఏ పల్లెకు వెళ్లిన ఎక్కడకు వెళ్లిన మన అభ్యర్థికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మా ఓట్లు ఈసారి మీకే వేసి గెలిపిస్తామని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారని తెలిపారు. భాజపా నాయకులు కార్యకర్తలు మే13 వరకు ప్రజలలోకి వెళ్లి నరేంద్ర మోడీ పథకాలు వివరిస్తూ మనం మన ఖమ్మం పార్లమెంట్ గెలిచే వరకు అంతా అహర్నిశలతో పనిచేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తల్లాడ మండలం నుంచి చేరిన చల్లా నా గులు కి జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమాక పత్రాన్ని అందించారు. వారి జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు. తల్లాడ మండలంలో భాజాపాకు అత్యధికంగా ఓట్లు వేయించి వినోద్ రావు ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, జిల్లా నాయకులు మందా సరస్వతి, రాష్ట్ర నాయకులు దుద్దుకూరు వెంకటేశ్వరరావు, గంటల విద్యాసాగర్, మండల కార్యదర్శి రాయల రమేష్, కిసాన్ మూర్చ మండల అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు, యువమోర్చా మండల అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కి బుద్ధి చెప్పండి

**ఎన్నికల ప్రచారంలో కొప్పుల ఈశ్వర్**




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్) శుక్రవారం ఓదెల గ్రామంలో బీఆర్ఎస్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తోపాటు పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కార్యకర్తలతో భారీ ఊరేగింపు చేశారు ఈ సందర్భంగా. జడ్పిటిసి గంట రాములు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ మోసం చేసి అధికారంలోకి రాంగనే కరువు తాండవిస్తుందని రైతులు ప్రజలు సాగునీరు త్రాగునీరు కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా నీటి ఎద్దడి లేదని అందుకోసమే మళ్లీ మోసపోకూడదని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఓదెల మండలానికి అనేక అభివృద్ధి పనులు చేశామని ఓదెల నుండి కనగర్తి వరకు రోడ్డును వేయించామని అదేవిధంగా 69 కోట్లతో ఓదెల నుండి పెద్దపల్లి వరకు రోడ్డు వేయడం జరిగిందని అదేవిధంగా ఓదెల నుండి కొమిర వరకు ఎస్సారెస్పీ కెనాల్ వెంట రోడ్డు వేయించామని అదేవిధంగా గ్రామాల్లో అనేక సంక్షేమ పథకాలు గ్రామ అభివృద్ధికి అనేక నిధులు తెచ్చి గ్రామాలను సస్యశ్యామలం చేశామని అన్నారు ఏ ఒక్క రోజు కూడా రైతులకు నీరు లేక పంట ఎండిన దాఖలాలు కనబడలేదని అందుకే మళ్లీ మాయమాటలకు మోస మోసపోకుండా కారు గుర్తుపై ఓటు వేసి కొప్పుల ఈశ్వర్ ఎంపీగా గెలిపించాలని అన్నారు ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కి వీకెండ్ నాయకులు ఓట్లు వేసి గెలిపిస్తే పెద్దపెల్లి జిల్లా అభివృద్ధి వెనుకబడిపోతుందని అలాంటి నాయకులు ఓట్లు వేయొద్దని కొప్పుల అన్నారు అదేవిధంగా వేల కోట్ల రూపాయలు ఉన్న వివేక్ కుటుంబం పెద్దపల్లి అభివృద్ధికి ఏం చేసింది అని ప్రశ్నించారు కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు ఎవ్వరు కూడా స్థానికులు కాదని ఆయన విమర్శించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 120 రోజుల్లోనే ప్రజలు విసుగు చెందారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చాక ఆగమ్యం గోచరంగా తయారైందని రైతుల పంటలు సాగునీరు అందక ఎండిపోయాయని అదేవిధంగా కరెంటు సక్రమంగా ఇవ్వడం లేదని అదేవిధంగా పెన్షన్లు కూడా సరైన టైమ్ కు ఇవ్వడం లేదని రెండు లక్షల రుణమాఫీ ఎటు పోయిందని అదేవిధంగా కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని నిరుద్యోగ భృతి 2500 మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదని ఇంకా చెప్పుకుంటూ పోతే అనేక అబద్దాలతో మోసాలకు పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఇకనైనా గుర్తుపెట్టుకుని ఓడించాలని అన్నారు నిరుపేదల కోసం సంక్షేమ పథకాలు పెట్టింది బిఆర్ఎస్ పార్టీ అని కేసిఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అందాయని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత టీఆర్ఎస్ పార్టీని అన్నారు తప్పకుండా మళ్లీ మోసపోకుండా కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ నాయకులు పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# రామాయణం కోసం శ్రమిస్తున్న రణ్‌బీర్



'యానిమల్'తో సూపర్ హిట్ అందుకున్న రణ్‌బీర్ కపూర్ తర్వాత సినిమా కోసం సిద్ధమవుతున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ వ్యయంతో రూపొందించనున్న 'రామాయణ'లో ఆయన లుక్ కోసం జిమ్‌లో శ్రమిస్తున్నారు. ఎంతోమంది సెలబ్రిటీల వ్యక్తిగత ట్రైనర్ శివోహం.. 'యానిమల్' నుంచి 'రామాయణ' వరకు రణ్‌బీర్ ఎంతో చమటోడ్చినట్లు రాసుకొచ్చారు. 'మూడు సంవత్సరాల నుంచి రణ్‌బీర్ ఎంతో కష్టపడుతున్నారు. జీవితంలో షార్ట్‌కట్‌లు తీసుకోవడం వల్ల సాధించేదేమీ లేదు. మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి తగిన ప్రణాళిక అవసరం. ఆయన సంకల్పం చాలా గొప్పది. మీతో ఇన్నేళ్ల నా ప్రయాణం మర్చిపోలేని జ్ఞాపకాలను ఇచ్చింది. తదుపరి బ్లాక్‌బస్టర్‌కు ముందుగానే శుభాకాంక్షలు' అని రాసుకొచ్చారు. 'యానిమల్' లుక్‌ను కొత్త ఫొటోతో పోలుస్తూ ఒక ఇమేజ్‌ను షేర్ చేశారు. దీనికి 'రామాయణ ది ఫిల్మ్' అనే హ్యాష్ ట్యాగ్‌ను జోడించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ లుక్ అదిరిపోయిందంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. ఇటీవలే రణ్‌బీర్ విలువిద్య నేర్చుకుంటున్న ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ చిత్రం కోసం ఆయన కొన్ని రోజుల పాటు మాంసాహారం, మద్యపానం మానేశారు. భారీ తారాగణంతో నిర్మిస్తున్న 'రామాయణ' అప్‌డేట్స్ కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొన్ని నెలల పాటు ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకొన్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ముంబయిలోని ఓ స్టూడియోలో చిత్రీకరణ మొదలైంది. ఇందులోని నటీనటులు లుక్‌లు లీక్ కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కు అప్పగించినట్లు సమాచారం. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మూడు భాగాలుగా దీన్ని విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. తొలి పార్ట్‌ను 2025 దీపావళికి తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నారు.

## మలయాళ సినిమాల హవా

టాలీవుడ్‌లో ప్రస్తుతం మలయాళ సినిమాల హవా నడుస్తుందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఏడాది వచ్చిన ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, భ్రమయుగం తెలుగులో మంచి కలెక్షన్లు సాధించాయి. చిన్న కాన్సెప్ట్‌తో తీసిన ఈ సినిమాలు కేవలం మలయాళ ప్రేక్షకులనే కాదు..అందర్నీ మెప్పిస్తున్నాయి. అందుకే మనవాళ్లు మలయాళ సినిమాలను రీమేక్ చేయడంపై ఆసక్తి చూపిస్తున్నారు. అయితే మలయాళంలో సూపర్ హిట్ అయిన మరో సినిమా తెలుగు ఓటీటీలోకి రాబోతుంది. కరోనా సెకండ్ వేవ్ టైంలో మలయాళంలో వచ్చిన చిత్రం నయట్టు. 2021లో కరోనా వలన థియేటర్‌లు మూసి ఉండడంతో ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో నేరుగా విడుదలై మంచి హిట్ అందుకుంది. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ సినిమాను తెలుగులో కోటా బొమ్మాళిఅంటూ రీమేక్ చేశారు. అయితే కోటా బొమ్మాళి ప్రస్తుతం ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుండగా.. ఒరిజినల్ వెర్షన్ నయట్టును మళ్లీ తెలుగులోకి తీసుకువస్తుంది ఆహా. ఈ సినిమాను చుండూరు పోలీస్ స్టేషన్ అనే పేరుతో తీసుకువస్తుంది. ఏప్రిల్ 26 నుంచి ఆహాలో ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రకటించింది. ఇక సినిమా కథ విషయానికి వస్తే.. తాము చేయని హత్య కేసులో ముగ్గురు పోలీసు అధికారులు చిక్కుకుంటారు.ఈ కేసు నుంచి వాళ్లు బయటపడతారా? లేదా? చివరకు వాళ్ల జీవితం ఎలా మారింది? అనే కథాంశం చుట్టూ ఈ చిత్రం తిరుగుతుంది. కుంచాకో బోబన్, జోజు జార్జ్, నిమిషా సజయన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మార్టిన్ ప్రక్కత్ దర్శకత్వం వహించాడు.

## షాహిద్‌ను డైరెక్ట్ చేయనున్న వంశీపైడిపల్లి



బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ తెలుగు దర్శకులతో సినిమాలు ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే షాహిద్ కపూర్ సందీప్ రెడ్డి వంగాతో 'కబీర్ సింగ్', గౌతమ్ తిన్ననూరితో 'జెర్సీ' చేశాడు. ఈ రెండు సినిమాలు తెలుగు రీమేక్ లే కావడం విశేషం. వాటిలో 'కబీర్ సింగ్' బ్లాక్ బస్టర్ గా నిలవగా.. 'జెర్సీ' మాత్రం విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, బాక్సాఫీస్ దగ్గర ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ఈ సినిమాల అనంతరం షాహిద్ మరో టాలీవుడ్ దర్శకుడిని లైన్‌లో పెట్టినట్లు తెలుస్తుంది.'బృందావనం, 'ఎవడు', 'మహర్షి, 'వారసుడు' సినిమాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న వంశీ పైడిపల్లి తో షాహిద్ తన నెక్స్ మూవీ చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి షాహిద్‌తో సంప్రదింపులు జరుపగా ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. పాన్ ఇండియా మూవీగా రూపొందనున్న ఈ చిత్రానికి దిల్ రాజ్ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు సమాచారం. ఇక ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## గోట్ సినిమా కోసం శ్రీలీలకు ఆఫర్ ?



దర్శకుడు వెంకట్ ప్రభు సినిమాలకు ఓ ప్రత్యేకత ఉంటుంది. టెక్నికల్‌గా హైలో ఉంటుంది. స్క్రీన్ మొత్తం నటీనటులు కనిపిస్తారు. విజయ్‌తో ఆయన తెరకెక్కిస్తున్న గోట్ చిత్రంలోనూ ఇవి కొనసాగుతున్నాయని టీమ్ చెబుతోంది. ఈ చిత్రం తర్వాత తన 69వ చిత్రం చేసి విజయ్ నటనకు స్వస్తి పలకనున్నారనే టాక్ కొంతకాలంగా వినిపిస్తోంది.వెంకట్‌ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టెయిన్‌మెంట్ సంస్థ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. నటి మీనాక్షి చౌదరి, స్నేహ, లైలా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రశాంత్, ప్రభుదేవా, వైభవ్, ప్రేమ్‌జీ, మైక్ మోహన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నట్లు యూనిట్ వర్గాల నుంచి సమాచారం. అయితే ఈ చిత్రం గురించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇందులో ఓ పత్యేక పాత్రలో త్రిష తళుక్కుమన బోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడా స్పెషల్ అప్పీరియన్స్‌ను ఇవ్వడానికి టాలీవుడ్ క్రేజీ నటి శ్రీలీలతోచర్చలు జరుగుతున్నట్లు మరో వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. అంతే కాదు. ఇందులో శ్రీ లీలకు ప్రత్యేకంగా ఒక పాట కూడా ఉందని తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. ఇదే నిజం అయితే శ్రీలీల కోలీవుడ్ ఎంట్రీ చిత్రం గోట్ అవుతుంది. అలాగే తమిళ స్టార్ అజిత్‌తో జత కట్టడానికి రెడీ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## వాణిజ్య ప్రకటనలతో మహేశ్ బాబు బిజీ



సూపర్‌స్టార్ మహేష్ సినిమాలు చేస్తూనే మరోపక్క వాణిజ్య ప్రకటనలు, వ్యాపారాలతోనూ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన హైదరాబాద్‌లో ఏషియన్ సంస్థతో కలిసి ఏఎంబి సినిమాస్ పేరుతో మల్టీప్లెక్స్‌ని నిర్వహిస్తున్నారు. ఏషియన్ మహేష్ బాబు మల్టీప్లెక్స్ అనగానే ఒక ల్యాండ్ మార్క్ అయిపోయింది. ఇప్పుడు మహేష్ బాబు తన బిజినెస్‌ని మరింత పెంచుతున్నారు. మరోసారి ఏషియన్ సంస్థతో కలిసి ఇదే ఏఎంబి పేరుతో బెంగళూరులో మల్టీప్లెక్స్ మొదలు పెట్టబోతున్నారు. ఇక ఈ మల్టీప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఏషియన్ సంస్థ ఒక అధికారిక ప్రకటన రిలీజ్ చేసింది. ఈ పూజా కార్యక్రమాలలో ఏషియన్ సంస్థ చీఫ్ సునీల్ నారంగ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు, కన్నడ నిర్మాత రాక్‌లైన వెంకటేష్ ఉన్నాయి. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే మహేష్‌బాబు కుటుంబ సభ్యులు ఎవరూ ఈ వేడుకలో పాల్గొనలేదు.

## షాహిద్‌కు పెద్ద ఫ్యాన్‌ను..మృణాల్ ఠాకూర్



షాహిద్ కపూర్ హీరోగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రం 'జెర్సీ'. నాని కథానాయకుడి గా తెలుగులో వచ్చిన 'జెర్సీ' రీమేక్‌గా రూపొందింది. ఇందులో షాహిద్ సరసన మృణాల్ ఠాకూర్ నటించారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆ సినిమాలోని ఓ సన్నివేశాన్ని గుర్తుచేసుకున్నారు.'నేను షాహిద్ కపూర్‌కు అభిమానిని. ఆయనతో కలిసి నటించే అవకాశం రాగానే వెంటనే ఓకే చెప్పాను. మొదటిరోజు షూటింగ్‌లో ఆయన నవ్వు చూస్తూ చాలాసేపు అలానే ఉండిపోయా. మీ నవ్వు తెరపై ఎలా ఉందో నిజంగా కూడా అలాగే ఉందని చెప్పాను. ఆయనతో నటించిన రోజులను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. మంచి కో-స్టార్. అంతపెద్ద స్టార్‌తో నటించాలంటే మొదట ఇబ్బందిగా అనిపించింది. వారం తర్వాత అలవాటుపడ్డాను. ఆ సినిమాలో ఒక సన్నివేశంలో నటించాలంటే చాలా భయపడ్డాను. అందులో షాహిద్ కపూర్‌ను కొట్టే సన్నివేశం చాలా కఠినమైనది. నేను నిదానంగా కొడతాను.. మీరు ఎడిట్ చేసుకోండి అని సూచించాను. దానికి దర్శకుడు అంగీకరించలేదు. ఈ సీన్‌కు షాహిద్ చాలా సపోర్ట్ చేశారు. 'మీ మాజీ బాయ్‌ఫ్రెండ్‌ను గుర్తుచేసుకుని నన్ను చెంపదెబ్బ కొట్టండి' అని సరదాగా చెప్పారు. ఆ సన్నివేశాన్ని కేవలం రెండు కెమెరాలతో చిత్రీకరించారు. మూడు గంటల సమయం పట్టింది' అని గుర్తుచేసుకున్నారు. ఇక మృణాల్ తనకు వచ్చిన అవకాశాల గురించి ఇటీవల మాట్లాడారు. తనను తాను నిరూపించుకొనే అవకాశాల కోసం ఎదురుచూసినట్లు చెప్పారు. తల్లి, అక్క పాత్రలు పోషించాల్సి వచ్చినా భయపడనన్నారు. సంవత్సరానికి 5 సినిమాల్లో నటించాలనే కోరికేం లేదని.. చేసిన ఒక్క చిత్రమైనా ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తిండిపోతే చాలన్నారు. తాజాగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఫ్యామిలీస్టార్'తో సందడి చేసిన మృణాల్ ప్రస్తుతం బాలీవుడ్‌లో ఒక సినిమా చేస్తున్నారు.

## కాళేశ్వరంపై అధికారులతో జస్టిస్ చంద్రఘోష్ సమీక్ష

- అవకతవకలపై పలు విషయాల్లో ఆరా
- అవసరమైతే కెసిఆర్‌తోనూ విచారిస్తామని వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్25అక్షరం న్యూస్)

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇరిగేషన్ అధికారులతో జ్యూడిషియల్ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్ సమావేశం అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు భద్రత, పిల్లర్ల కుంగుబాటుపై జసిస్ట్ చంద్రఘోష్, ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. అవసరమైతే మాజీ సీఎం కేసీఆర్ ను పిలిచి మాకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామన్నారు. రెండు మూడు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పేపర్ ప్రకటన ఇచ్చి ప్రజల అభిప్రాయ సేకరణ చేస్తామన్నారు. నిపుణుల అభిప్రాయాలను తీసుకొని విచారణ మొదలు పెడతామని జస్టిస్ చంద్రఘోష్ అన్నారు. విచారణలో ఎన్ డీ ఎస్ ఏ, విజిలెన్స్ రిపోర్ట్, కాగ్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇంజనీర్లు, ఎన్ డీఎస్ ఏ అథారిటీతో కూడా సమావేశం అవుతామన్నారు. వీరిచ్చే టెక్నికల్ అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారణ కొనసాగిస్తామన్నారు. కాళేశ్వరం బ్యారేజీతో సంబంధమున్న ప్రతి ఒక్కరిని కలిసి సమాచారం సేకరిస్తామన్నారు. లీగల్ సమస్యలు తలెత్తకుండా విచారణ కొనసాగిస్తామన్నారు.రెండోసారి మేడిగడ్డ గ్రౌండ్ కు వెళ్లి బ్యారేజీలను పరిశీలిస్తామన్నారు.నిర్మాణ సంస్థలతోపాటు అవసరమైతే రాజకీయ నాయకులకు సైతం నోటీసులు ఇస్తామన్నారు. సెకండ్ విజిట్లో మేడిగడ్డ గ్రౌండ్ కు వెళ్లి బ్యారేజీలను పరిశీలన చేస్తాం. ఇప్పటివరకు పవర్ పాయింగ్ ప్రజెంటేషన్ల ద్వారా విషయాలను తెలుసుకున్నాను. నివేదిక ల ఆధారంగానే విచారణ కొనసాగుతుందన్నారు జస్టస్ చంద్రఘోష్.

## ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్ అవకాశాలున్నాయా?



ఐపీఎల్ 2024 సీజన్ 17 ఆరంభానికి ముందే ఏ జట్టూ ఎదుర్కోనంత ట్రోలింగ్ ముంబై ఇండియన్స్ ఎదుర్కొంటూ వచ్చింది. ఇక టోర్నీ ప్రారంభమయ్యా ఆ ట్రోలింగ్ మరింత ఎక్కువైంది. ట్రోలింగ్‌కు తగ్గట్టే ఆ జట్టు ఆటతీరు ఉంది. ఇప్పటి వరకూ కేవలం 6 పాయింట్లే సాధించిన ముంబైకు ప్లే ఆఫ్ చేరే పరిస్థితి ఉందా లేదా.. ఐపీఎల్ 2024 సీజన్ 17లో జట్టు యాజమాన్యం ఒక్కసారిగా కెప్టెన్‌ను మార్చి విమర్శలపాలైంది. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా ఉన్న హార్దిక్ పాండ్యాను తెచ్చుకుని రోహిత్ శర్మను పక్కనబెట్టి సారధ్య బాధ్యతలు అప్పగించింది. దాంతో సహజంగానే రోహిత్ అంటే పడిచచ్చే ఫ్యాన్స్ ఒక్కసారిగా ముంబై ఇండియన్స్ జట్టుకు దూరమయ్యారు. ట్రోలింగ్ ప్రారంభించారు. భారీగా సోషల్ మీడియాలో అన్‌ఫాలో అవడం చర్చనీయాంశంగా మారింది. ఇదంతా ఓ ఎత్తైతే టోర్నీ ప్రారంభం అయ్యాక ఆ జట్టు ఆటతీరు మరింత విమర్శలకు దారితీసింది. కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ఓ రేంజ్‌లో ఆడుకోవడం ప్రారంభించారు నెటిజన్లు. హార్దిక్ పాండ్యా ఆట కూడా అలానే ఉంది. ముంబై ఇండియన్స్ ఇప్పటి వరకూ 8 మ్యాచ్‌లు ఆడగా కేవలం మూడింట మాత్రమే విజయం సాధించి ఆరు పాయింట్లు దక్కించుకుంది. పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో ఉంది. తాజాగా రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓటమిపాలైంది. ఇప్పుడిక ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్ చేరాలంటే మిగిలిన ఆరు మ్యాచ్‌లను భారీ రన్‌రేట్‌తో గెలవాల్సి ఉంది. ఒక్క మ్యాచ్ ఓడినా ప్లే ఆఫ్ అవకాశాలు పోగొట్టుకుంటుంది. ఈ నెల 27న ఢిల్లీ కేపిటల్స్ జట్టుతోనూ, లక్నో సూపర్ జెయింట్స్‌తోనూ, మే 3న కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుతోనూ, 6వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతోనూ, 11న మరోసారి కేకేఆర్‌తోనూ, 17న లక్నో సూపర్ జెయింట్స్‌తోనూ తలపడనుంది. ఈ ఆరు మ్యాచ్‌లు భారీ రన్‌రేట్‌తో గెలిస్తే 12 పాయింట్లు సాధించడం ద్వారా మొత్తం 18 పాయింట్లతో ప్లే ఆఫ్‌కు చేరుకునే పరిస్థితి ఉంటుంది. కానీ ముంబై ఇండియన్స్ ఫామ్ చూస్తుంటే ఇది దాదాపుగా అసాధ్యంగానే ఉంది.

## ధోనీని కలవాలని ఉంది: 103 ఏళ్ల సీఎస్కే సూపర్ అభిమాని



మహేంద్ర సింగ్ ధోనీ అంటే ఇష్టపడని అభిమానులు ఎవరూ ఉండరు. ఆయనకు దేశ వ్యాప్తంగా కాదు.. ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు.. ఫుల్ క్రేజ్ కూడా ఉంది. తాజాగా.. ధోనీ ఐపీఎల్ లో ఆడుతున్న సంగతి తెలిసిందే. ఆయనకిదే చివరి సీజన్ అని అందరూ అనుకుంటున్నారు. ఈ క్రమంలో.. అభిమానులు తలాను చూసేందుకు స్టేడియానికి పోటెత్తుతున్నారు. చిన్న చితకా అని తేడా లేకుండా మహీ కోసం బారులు తీరున్నారు. ఇదిలా ఉంటే.. ధోనీకి అమ్మాయిలు, అబ్బాయిలతో పాటు చిన్న పిల్లలు కూడా ఎక్కువ సంఖ్యలోనే అభిమానులు ఉన్న సంగతి తెలిసిందే. అయితే.. అతనికి 103 ఏళ్ల తాత.. రాందాస్ అనే వీరాభిమాని ఉన్నాడు. కాగా.. చెన్నై ఫ్రాంచైజీ రిలీజ్ చేసిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అందులో ఓ వ్యక్తి.. రాందాస్ తాతను మీరు ఎంఎస్ ధోనిని కలవాలనుకుంటున్నారా? అడిగిన ప్రశ్నకు.. రాందాస్ కొంచెం చిరునవ్వుతో 'అవును.' అని చెప్పారు. ఈ వీడియోలో 103 ఏళ్ల సీఎస్కే అభిమాని రామ్‌దాస్.. ధోని మరియు ఫ్రాంచైజీపై తనకున్న ప్రేమను వెల్లడించాడు. రాందాస్ క్రికెట్ అభిమాని. నేటికీ అతను క్రికెట్ మ్యాచ్‌లు చూస్తాడు. కానీ.. క్రికెట్ ఆడటానికి భయపడతాడు. సీఎస్కేని ఉత్సాహపరచడం.. ఐపీఎల్ మ్యాచ్‌లు చూడటం చాలా ఇష్టం. చెన్నైతో తలపడే ఢిల్లీ ఐపీఎల్ మ్యాచ్‌ను చూడటానికి ఢిల్లీ వెళ్లాలనుకుంటున్నారా అని రాందాస్‌ను అడగగా.. ఆయన నవ్వుతూ.. నేను ఢిల్లీ వరకు నడుచుకుంటూ వెళ్లి చూస్తానని చెప్పారు. ఈ వీడియోలో రాందాస్ మాట్లాడుతూ.. స్కూల్‌లో చదువుతున్నప్పుడు క్రికెట్‌పై ఆసక్తి ఉండేదన్నారు. అయితే దెబ్బలు తగులుతుందనే భయం ఉండేది.. బౌలింగ్ చేస్తాను.. క్రికెట్ అంటే ఇష్టం, క్రికెట్ ఆడాలంటే భయం.. అని చెప్పుకొచ్చారు. '20 ఓవర్ల ఆట త్వరగా ముగుస్తుంది. కావున నాకు అది ఇష్టం.' అని చెప్పారు. మరోవైపు.. రాందాస్ ఇప్పటికీ చెన్నై జట్టుకు ధోనీనే కెప్టెన్‌గా భావిస్తున్నాడు.ఇదిలా ఉంటే.. సీఎస్కేకు చాలా సంఖ్యలో అభిమానులు ఉన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా.. శరవణన్ హరికి సీఎస్కే అంటే పిచ్చి. తాను చెన్నై మ్యాచ్ ఎక్కడ జరిగినా అక్కడ వాలిపోతాడు. తన ఒంటికి పసుపు రంగు వేసుకుని, సీఎస్కే జెర్సీలో వెళ్లి జట్టును ఉత్సాహపరుస్తాడు.

..

# ఎపిలో ఉచిత పథకాల జోరు

**బటన్ నొక్కడంపైనే జగన్ ప్రచారం**

**ఇదే అభివృద్ధిగా చిత్రీకరణ**

విజయవాడ,ఏప్రిల్25(అక్షరం న్యూస్)

ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడంపై దేశ వ్యాప్తంగా అన్ని స్థాయిలలో చర్చ జరగాల్సి ఉంది. జగన్ తన చేతికి ఎముక లేదన్నట్లుగా చేస్తున్న పందేరాల వల్ల ఖజానా వట్టిపోయింది. ఎన్నికలకు ముందే ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టమని అధికారులను సిఎం జగన్ పదేపదే పురమాయించడం చూస్తే ఎంతగా అప్పుల్లో కూరుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. హామీలు ఇచ్చిన నేతలు అధికారంలోకి వచ్చాక డబ్బులను పందేరం చేస్తూ అభివృద్ధిని కుంటుపడేస్తున్నారు. దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో ఉచిత డబ్బు పంపిణీ అన్నది ఓ నినాదంగా మారింది. ఎపిలో జగన్ చేస్తున్న డబ్బుల పందేరం బహుశా దేశంలో ఎక్కడా ఉండదేమో. అధికారం కోసం రాజకీయ పక్షాలు బాధ్యతారహితంగా హామీలు గుప్పిస్తున్నాయి. రాష్ట్రాల్లో ఉచిత హామీలుకాని, ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు అనేకం చేస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదు. ఈ ఎన్నికల్లో ఇదే ప్రచారంగా జగన్ దూకుడు పెంచారు. మీ అందరి ఖాతాల్లో 58 నెలలుగా బటన్ నొక్కుతున్నానని చెబుతున్నారు. ప్రస్తుత రాజకీయాలతో పాటు, ఇతర వ్యవస్థలలో వేళ్లూనుకుంటున్న కులం, మతం, ప్రాంతీయ తత్వాలు దేశానికి చాలా ప్రమాదకరమని గుర్తించడం లేదు. కులం, డబ్బు, మతం, నేర స్వభావాలకు పెద్దపీట వేస్తున్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే కన్నా అసాధ్యం అని నేతలు లేదా పాలకులు చెప్పలేక పోతున్నారు. నాయకులంతా నిర్దిష్టంగా చెప్పగలిగి ఉండాలి. అలాగే ఏ స్కీములు వృధా అయినవో వివరించాలి. అలాకాకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని గొప్పగా ప్రకటించుకోవడం సరికాదు. దీంతో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉంటుంది. రైతు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించడం ఏటా జరుగుతోంది. దీనిపై గతంలోనే ఆర్‌బిఐ ఓ మారు హెచ్చరించింది. వందల కొద్దీ హామీలు ఇచ్చినప్పుడు వాటిని అమలు చేయగలమా లేదా అని అధికారంలోకి వచ్చివారు ఆలోచించడం లేదు. పార్టీతో తమకు ఏమి సంబంధం అని తప్పించుకోవచ్చు. కాని ఎన్నికల్లో ప్రచారం చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోరన్నది గుర్తించాలి. ఎపికి ప్రత్యేక హోదాపై ఇచ్చిన హామీ ఆచరణ సాధ్యం కాలేదు. దానిని కప్పిపుచ్చుకునేందుకు బిజెపి నానా తంటాలు పడింది. అది సాధ్యమైనదే అయితే కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదన్నది ఆలోచన చేయాలి. తెలంగాణలో దళితులకు పదిలక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించి చేతులెత్తేసింది. దీనిపై కెసిఆర్ ఆలోచన చేయలేదు. ఓటమి చెందినా ఇవే పథకాలను అమలు చేయడం లేదని నిలదీస్తున్నారు. అలాగని వారిని పక్కన పెట్టాలని కాదు..వారికి ఉద్యోగ, ఉపాధి కోసం ఆలోచన చేయాలి. కులం,మతం, చూడవద్దు, ప్రాంతం, పార్టీ అని చూడకుండా కార్యక్రమాలను మాత్రం ముందుకు తీసుకుని వెళ్లాలి. ఆయా సంక్షేమ పథకాలను గుదిబండగా కాకుండా అబివృద్ధికి ఆనవాళ్లుగా చేయాలి. ఒకప్పుడు ఎన్.టి.ఆర్. రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తానంటే అప్పటి ఇతర రాజకీయ పక్షాలు ఆయనను తీవ్రంగా విమర్శించాయి. అవే పార్టీలు దానిని కిలో రూపాయికే బియ్యంగా మార్చాయి. ఇది ప్రజలపై ఎంతటి భారాన్నిమోపుతుందో పాలకులు గమనించడం లేదు. ఇలాంటి పథకాలనుఏ పక్న పెట్టాలి. డబ్బుల పందురాన్ని పక్కన పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయాలి. వనరులును ఉపయోగించి సంపద సృష్టించాలి. అప్పుడే దేశం బాగుపడగలదని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. ఉచిత పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీయవద్దన్నారు.

## విభజన హామీలపై కేంద్రం మోసం

**ప్రత్యేకహోదాపై ఎందుకు రాజీ పడాలి: గఫూర్**

కర్నూలు,ఏప్రిల్25(అక్షరం న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు... పదేళ్లు ఇవ్వాలన్న బిజెపి మోసం చేసిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ గుర్తు చేశారు. ఎన్నికల్లో బిజెపి ఇచ్చిన హామీలపై నిలదీయాలన్నారు. ఈ హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి కుళ్లు రాజకీయాలను నిలదీయాలన్నారు. దేశంలోనే రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని, ఇటువంటి ప్రాంతానికి బుందేల్‌ఖండ్, కెబికె తరహా ప్యాకేజీలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఉమ్మడి పోరాటాల ద్వారా విభజన చట్టంలోని హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. విభజన హామీలు, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, ప్రత్యేక హోదా సాధన కోసం కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు. ఆంధ్రాకు జరిగిన అన్యాయం దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. అడగాల్సిన వారు అడగరని, ఇవ్వాల్సిన వారు ఇవ్వడం లేదని విమర్శించారు. పార్లమెంట్‌లో ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రత్యేక హోదా సాధనకు ఆషామాషీగా ధర్నాలు, ర్యాలీలు చేస్తే సరిపోదని పేర్కొన్నారు. సుదీర్ఘ పోరాటానికి సమయాత్తం కావాలని అన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి వద్దకు, కేంద్ర హోం శాఖ మంత్రి వద్దకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

కూడా ఈ విషయంలో చిత్తశుద్ధిని ప్రదర్శించలేదన్నారు. తనకు 25 మంది ఎంపిలను ఇస్తే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి హక్కులన్నింటినీ సాధిస్తామని గత ఎన్నికల ముందు జగన్ చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు ఇదే విషయంలో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ఇదే ప్రచారం కావాలన్నారు.

## స్థూలకాయం కూడా జబ్బే

**దాంతో గుండెపోటుకు అవకాశం**

న్యూఢిల్లీ,ఏప్రిల్25((అక్షరం న్యూస్)

స్థూలకాయుల్లోనే గుండెపోట్లు అధికమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనిని గుర్తించి సరిదిద్దుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెపై కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బ తింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి. స్థూలకాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీర బరువు మరింత పెరిగితే, అప్పుడు కీళ్ళపై భారం పడుతోంది. కీళ్లు, పాదాల ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి.శరీర కొవ్వును ఖచ్చితంగా కొలవడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స్ (బి.ఎం.ఐ) ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధమైన మార్గం. భారతదేశంలో బి.ఎం.ఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బి.ఎం.ఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబ కాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు.

# 400సీట్లలో ఒకటి గెలిచాం

- **ఇంకా 399 గెలవాల్సి ఉంది**
- **బండి సంజయ్ నామినేషన్‌లో గుజరాత్ సిఎం**

కరీంనగర్,ఏప్రిల్25(అక్షరం న్యూస్)

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. వీరంతా వెంటరాగా రిటర్నింగ్ అధికారికి బండి సంజయ్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు బండి సంజయ్ నామినేషన్ తర్వాత కరీంనగర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లపై బీజేపీ నేతలు విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదని విమర్శించారు.

లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్‌లో బీజేపీ ఖాతా తెరిచిందని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రబాయి పటేల్ తెలిపారు. సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుందన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామన్న ఆయన, ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలని పిలుపునిచ్చారు. మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. మోదీని ఆశీర్వదించండి.. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారన్నారు భూపేంద్రబాయి. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపి, భారత



విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీకే దక్కిందన్నారు. మా కెప్టెన్ మోదీ..కాంగ్రెస్ కెప్టెన్ ఎవరని ప్రశ్నించారు బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్. తానూ లోకల్, బీఆర్‌ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తుపట్టలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. తనను ఓడగొట్టడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని మండిపడ్డారు. 12వేల కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తనకే ప్రజల మద్దతు ఉందన్నారు బండి సంజయ్. దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోదీ వైపు చూస్తోందన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. మరోసారి బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలు మే 13న ఓటు వేయాలని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు.

# తిరుపతిలో వైకాపా, టిడిపి బాహాబాహీ

**నామినేషన్ల దాఖలులో ఉద్రక్తత**

**లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టిన పోలీసులు**

తిరుపతి,ఏప్రిల్25(అక్షరం న్యూస్)

తిరుపతిలో తెలుగుదేశం, వైసీపీ కార్యకర్తల ఘర్షణతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. చంద్రగిరి వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో కలిసి నామినేషన్ వేయడానికి తిరుపతి ఆర్డీవో కార్యాలయానికి వచ్చారు. ఇందు కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు ఆర్డీఓ కార్యాలయం దగ్గర గుమికూడారు. అంతకు ముందే టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని కూడా పెద్ద ఎత్తున ర్యాలీతో ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్లు వేసేందుకు లోపలికి వెళ్లారు. వారు లోపలికి వెళ్లిన తర్వాత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై రాళ్ల దాడి జరిగిందంటూ వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యకర్తలపై దాడులకు దిగారు. టీడీపీ కార్యకర్తలు ప్రతి దాడులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకోవడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. అభ్యర్థులు ఇద్దరూ నామినేషన్లు వేసి వెళ్లిపోయేంత వరకూ చుట్టుపక్క ఎవర్నీ? ఉండనీయకుండా లాఠీచార్జ్ చేశారు. రెండు పార్టీల కార్యకర్తల్ని చెరో వైపు చెల్లా చెదురు చేశారు. కాసేపటి తర్వాత పరిస్థితి సద్దుమణిగింది. చంద్రగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ సారి ఒంగోలు నుంచి ఎంపీగా పోటీ చే?సతున్నారు. చంద్రగిరి నుంచి తన కుమారుడు మోహిత్ రెడ్డికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించుకున్నారు. ఓ వైపు ఒంగోలులో ప్రచారం చేస్తూ.. మరో వైపు కుమారుడి రాజకీయాన్ని కూడా చక్కదిద్దుతున్నారు. ఈ రోజు నామినేషన్ వేయించేందుకు స్వయంగా వచ్చారు. మరో వైపు టీడీపీ నేత పులివర్తి నాని చావో రేవో అన్నట్లుగా రాజకీయం చేస్తున్నారు. ఆయన ఓ సారి దొంగ ఓట్ల వివాదంలో ఒంటిపై పెట్రోల్ పోసుకోవడంతో చాలా రోజుల పాటు ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చింది. ఆయన భార్య సుధారెడ్డి కూడా చెవిరెడ్డిపై పోరాడు?న్నారు. పేదల ఇళ్లు తొలగిస్తున్న సందర్భంలో ఆమె అడ్డుకోవడానికి వెళ్తే పోలీసులు లాగి పడేసిన ఘటనలో ఆమె కాలు విరిగింది. తీవ్రమైన వేధింపుల మధ్య తాము రాజకీయం చేస్తున్నామని పులివర్తి వర్గీయులు అంటున్నారు. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురు పడితే పరిస్థితి ఉద్రిక్తంగా మారుతోంది. ఎన్నికల్లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే సమస్యాత్మక నియోజకవర్గాల్లో చంద్రగిరి కూడా ఉంటుందని భావిస్తున్నారు. గత ఐదేళు ుగా రాజకీయాల్లో ప్రత్యర్థులు కన్నా.. వ్యక్తిగత శత్రువులు అన్నట్లుగా రెండు పార్టీలు మారిపోవడంతో సమస్యలు వస్తున్నాయి. ఈ ఎన్నికల్లో అవి మరింత ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటా

**హామీలపై కాంగ్రెస్ నేతలను నిదీయాల్సిందే**

**ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

నిజామాబాద్,ఏప్రిల్25అక్షరం న్యూస్)

ఎన్నికలయ్యే వరకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. రైతురాజ్యం రావాలని, దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మళ్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. మిర్యాలగూడ యాత్రలో రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. నిజామాబాద్ అబ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు.



అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకేత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..120 రోజులు దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.

రైతురుణమాఫీ ఇప్పుడు ఆగస్టు 15 అని చెబుతున్నాడని, ఎన్నిసార్లు అబద్దాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరాలని సూచించారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని బాండ్‌పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేసిన అర్వింద్.. ఇప్పుడు తనను కాదని, మోదీ ముఖం చూసి ఓటు వేయాలని కోరడం విడ్డూరమన్నారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన గురుకుల కలశాల విద్యార్థులు

**- విద్యార్థులు, అధ్యాపక బృందాన్ని అభినందించిన జిల్లా మైనారిటీ అధ్యక్షుడు: ఎండీ.యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.25/ అక్షరం న్యూస్:** బుధవారం ప్రకటించిన ఇంటర్ మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లాలోని మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి ఉత్తమ ర్యాంకులు సాధించటం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటి అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇల్లందులోని మైనారిటీ బాలుర గురుకుల కళాశాలలో ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సరంలో యస్కే. హాఫీజ్ కు 470మార్కులకు గాను 466, పాల్వంచలోని మైనారిటీ గురుకుల బాలికల కళాశాల ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సరం బి. శ్వేతకు 470కు 464, ఎండీ. హసీనా కౌసర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 963, అశ్వారావుపేటలో గల మైనారిటి బాలికల గురుకుల కళాశాల నుండి ఎల్. చేతన బైపీసీ మొదటి సంవత్సరంలో 440కు 431, ఎస్కే. హసీనా, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు 982, బూర్గంపహడ్( సారపాక) లోని బాలికల గురుకుల కళాశాల నుండి ఎస్కే. సనా హెచ్ఈసి మొదటి సంవత్సరంలో 500లకు 474, ఎస్కే. నజీమా సిఈసి మొదటి సంవత్సరంలో 500లకు 486 మార్కులు, సీఈసీ ద్వితీయ సంవత్సరం లో యస్కే. బుష్రా 1000 కు 940 సాధించడం జరిగిందని అన్నారు. కార్పోరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపక బృందానికి, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బాలిక సాధికారత మిషన్ కు ఎంపికైన బాలికలకు మెడికల్ టెస్టులు పూర్తి



**జ్యోతి నగర్ ఏప్రిల్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఎన్టిపిసి ఉద్యోగి అభివృద్ధి కేంద్రంలో ఈ ఏడాది ఎన్టిపిసి నిర్వహించే బాలిక సాధికారత మిషన్ జంశిక్షణ కార్యక్రమానికి 120 మంది బాలికలను ఎంపిక చేశారు. ఎన్టిపిసి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే బాలికలను ఎంపిక చేశారు వీరికి వైద్య పరీక్షలు పూర్తి చేశారు మే నెలలో 45 రోజుల పాటు బాలిక సాధికారత మిషన్ శిక్షణ ప్రారంభమవుతుంది.

## పదవీ విరమణ పొందిన హెూంగార్డు ఆఫీసర్ ను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.25/ అక్షరం న్యూస్‌బీ ఇల్లందు యూనిట్ నందు పనిచేస్తూ గురువారం పదవీ విరమణ పొందిన హెూమ్ గార్డ్ రమణమూర్తి ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని సంతోషకరంగా గడపాలని తెలిపారు. ప్రతి రోజు వ్యాయమం అలవాటు చేసుకుని తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు.

## ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఏప్రిల్.25/ అక్షరం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం. ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాలలో కొత్తగూడెం కు చెందిన ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర,జిల్లా స్థాయి ర్యాంకులతో ప్రభంజనాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ ఎ.వరదారెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్ విద్యాసంస్థల పటిష్టమైన విద్యా ప్రణాళికలు, అంకితభావం గల అధ్యాపక బృందం, క్రమశిక్షణ తో కూడిన విద్యాభ్యాసం వలననే ఈ అద్భుతమైన ఫలితాలు సాదించాం అని హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం బ్రాంచ్ స్థాపించిన మూడు సంవత్సరాలలోనే ఎంపీసీ విభాగం నుంచి 470 మార్కులు గాను కొట్టే నికిత 467 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ కైవసం చేసుకున్నారని, కోమల్ 466, రవ్వ లిఖిత 465, మను శ్రీ 461, హిమ మాధురి 461, సాధించారని, అలాగే బైపిసి విభాగం నుంచి నేహా ఫిర్దోస్ 440 మార్కులు గాను 437,మార్కులు సాగించి రాష్ట్రస్థాయి 2 వర్యాంకు సాధించిందని, వీరితోపాటు సాత్విక 432, మార్కులు సాధించి మెరుగైన ఫలితాలతో కళాశాలలో విజయఢంకా మోగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి కొత్తగూడెం జోనల్ ఇంచార్జ్ సతీష్, ప్రిన్సిపల్ మాచర్ల అశోక్ వైస్ ప్రిన్సిపల్ రాజేష్ ఖన్నా అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ఆర్జి-3 జి ఎం ఎం సుధాకర్ రావు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 25 అక్షరం న్యూస్:** వేసవి కాలంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్రీడా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జీ.ఎం ఆర్జీ-3 ఏ.పి.ఏ ఎన్.సుధాకర రావు అన్నారు.ప్రతి సంవత్సరం నిర్వహించే వేసవి శిక్షణలో భాగంగా ఆర్.జీ-3 ఏ.పి.ఏ ఏరియా ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను 18 సంవత్సరాలలోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఈనెల 29వ తేది నుంచి 25 రోజుల పాటు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు (వాలీబాల్, ఫుట్ బాల్, ఆర్చరీ (విలువిద్య), హాకీ మొదలగు క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుతుందని, ఇట్టి శిక్షణ ను సద్వినియోగం చేసుకోగలరని జిఎం సుధాకర్ రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆసక్తి ఉన్న 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఈ నెల 28వ తేది లోపు తమ పేర్ల ను ఆర్.జీ-3 ఏరియా జీ.ఎం కార్యలయం లోని పర్సనల్ విభాగం నందు నమోదు చేయించుకోవాలని అన్నారు.

# రామసహాయంని సన్మానించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి తండ్రి గారైన మాజీ ఎమ్మెల్యే,మాజీ పార్లమెంటు సభ్యులు మరియు మాజీ రాజ్యసభ సభ్యులు రామసహాయం సురేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నూకల నరేష్ రెడ్డి వారు కలిశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రామసహాయం సురేందర్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు.పాల్గొన్న ముఖ్య నాయకులుసాధు రమేష్ రెడ్డి , రావూరి సైదుబాబు , తుపాకుల ఎలగొండ స్వామి, చావ నారాయణరావు కార్పొరేటర్ కమర్తపు మురళి , కమతం రామకృష్ణ, వల్లపు ఉపేందర్(లక్కీ) బొమ్మ ఉదయ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వాకింగ్ చేస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ...





**- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి వినూత్న ప్రచారం**
**- .ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 25 /అక్షరంన్యూస్:** గురువారం సాయంత్రం నగరంలోని గొరిల్లా పార్క్ సమీప వాకర్స్ ప్యారడైజ్ లో ట్యాంక్ బండ్ వద్ద ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి వాకింగ్ చేస్తూ.. అక్కడ వాకింగ్ చేస్తున్నవారిని పలకరిస్తూ... ఓట్లు అభ్యర్థించారు. అమ్మా..అక్కా.. అంటూ ఆప్యాయంగా మాట్లాడించారు. చేతి గుర్తుపై ఓటేసి.. తనను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని వివరించారు.

కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సమావేశం..

కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సమావేశానికి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థి నాయకులంతా తమ ప్రాంతాల్లో యువ న్యాయ్ పథకం గురించి వివరించి చైతన్యం నింపి .. భారీ మెజారిటీకి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముక్కా శేఖర్ గౌడ్ సయ్యద్ హుస్సేన్ షేక్ అబ్దుల్ రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్రావును అత్యదిక మెజారిటీ తో గెలిపించుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల సన్నాహాక కమిటీ సమాశం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా / ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/ ఏప్రిల్ :25** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నరసయ్య కోరారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అధ్యక్షతన మండల. కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం గురువారం జరిగింది, ఈ నెల 30వ తేదీన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ పార్టీపార్లమెంట్ ఎన్నికల సన్నాహక కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలని రోడ్డు షోకు మండలం నుండి పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించాలని నిర్ణయించారు,

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల సన్నాహక కమిటీ కి ఐదుగురు కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లు ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇవ్వాలని కోరింది,

రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సమావేశం కోరింది,

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభ్యర్థి గెలుపు కోసం సమిష్టి గా కృషిచేసినట్టు ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్రావు గెలుపు అంతకు రెట్టింపు గా కృషిచేయాలని కోరారు, ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయి , పందిర్ల లింగం గౌడ్ , మర్రి శ్రీనివాస్ రెడ్డి, కొండాపూర్ శ్రీనివాస్ రెడ్డి, గుండాడి రాంరెడ్డి , ఎ రవి, రఫిక్ , గంట బుచ్చాగౌడ్, మండల యూత్ అధ్యక్షులు బానోత్ రాజు నాయక్ ,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, నాయకులు కొత్త పల్లి దేవయ్య, మాందాటి దేవేందర్ యాదవ్, బండారి బాల్ రెడ్డి, నంది కిషన్, గంట ఆంజనేయులు గౌడ్, గంట వెంకటేష్ గౌడ్, పందిర్ల శ్రీ నివాస్ గౌడ్, రాంచందర్ నాయక్, కొంగరి బాల్ రెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

**- పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి**
**- మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా**
**- జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.25/ అక్షరం న్యూస్:** నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులంతా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు పోలింగ్ రోజున సమయాన్ని తెలియజేస్తూ ఓటు వేసే విధంగా అవగాహన కల్పించి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవిందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ మరియు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జమాఅతే ఇస్లామి హింద్ మణుగూరు ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ మిలాప్

**- దివ్య ఖుర్ఆన్ బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శకం : అస్మా ఆలం**



**భద్రాద్రి జిల్లా/ మణుగూరు/ ఏప్రిల్.25/ అక్షరం న్యూస్:** దివ్య ఖుర్ఆన్ బోధనలు మానవాళికి మార్గదర్శకమని జమాఅతే ఇస్లామి హింద్ మహిళా పట్టణ అధ్యక్షురాలు అస్మా ఆలం ఉద్భోధించారు. మణుగూరు పట్టణ జమాఅతే ఇస్లామి హింద్ మహిళా విభాగం అధ్యక్షురాలు అస్మా ఆలం ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అస్మా ఆలం మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్ అని , దివ్యఖుర్ఆన్ బోధనలు మానవాళికి మార్గదర్శకమని, ముస్లింలు పాటించే ఉపవాసాలు ఉన్నత వ్యక్తిత్వాన్ని అలవర్చేందుకు దోహద పడతాయన్నారు. మనిషి మంచి బుద్ధితో మెలగాలని, చెడు పనులకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల ఉపాధ్యక్షురాలు సూరయ్య బేగం, సాజిదా షాహిన్ ,సల్మా , నజ్మా పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొలిమికుంటలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం

**- -పాల్గొన్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్యాల మహేందర్**



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్ ): కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని కొలిమికుంట గ్రామములో పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గురువారం రోజున బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా కొలిమికుంట గ్రామంలో గడప గడప కు ప్రచారం లో కొలిమికుంట గ్రామ శాఖ అధ్యక్షులు మల్యాల మహేందర్, మాజీ ఉప సర్పంచ్ సత్తు తిరుపతి, రైతు సమన్వయ సమితి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి , పీఏసీఎస్ డైరెక్టర్ సత్తు నర్సయ్య,మాజీ ఉప సర్పంచ్ మల్యాల నారాయణ,మాజీ సర్పంచ్ చుక్కల కనకయ్య,కొలిమితుంట గ్రామ బీఆర్ఎస్ ఇన్చార్జి గుడిపాటి వెంకట్ రమణా రెడ్డి,సోషల్ మీడియా వారియర్ మోదం పెళ్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

**13 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం**



-పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ -మాజీ జడ్పీటీసీ ఇప్పనపెల్లి సాంబయ్య -మాజీ మండల పరిషత్ కో అప్షన్ మెంబర్, మైనారిటీ నాయకుడు జహీరొద్దీన్ చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్ )ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజున కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని 13వ వార్డులో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ని భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేశారు. ఈయొక్క ప్రచారం లో మాజీ జడ్పీటీసీ ఇప్పనపెల్లి సాంబయ్య, మాజీ మండల పరిషత్ కో అప్షన్ మెంబర్, మైనారిటీ నాయకుడు జహీరొద్దీన్ , బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వార్డు ప్రజలతో మాట్లాడుతూ మన విలువైన ఓటు మన కారు గుర్తుకు వేద్దాం, అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకుందాం అని అన్నారు.

## ఎంపీ ఎన్నికలకు ఓటర్ స్లిప్ ల పంపిణీ



**కొడకండ్ల,ఏప్రిల్25(అక్షరం న్యూస్):** కొడకండ్ల మండలంలో ఏప్రిల్ 25 గురువారం నుండి ఓటర్ స్లిప్ లను సంబంధిత భూత్ లెవల్ అధికారులు పంపిణీ చేయడం జరుగుతుందని ఇట్టి స్లిప్ లను ఓటర్ మహాశయులు మే13 వ తేదీన జరిగే లోక్ సభ ఎన్నికలలో వినియోగించుకోగలరని,ఈ ప్రక్రియకు కొడకండ్ల మండల ప్రజలు మరియు రాజకీయ నాయకులు సహకరించగలరని తహసీల్దార్ అంజయ్య కోరారు.

## రమణీయం,,,,,, కమనీయం,,,,

**- రాములోరి రథోత్సవం రథోత్సవం లో పాల్గొన్న వేలాది మంది భక్తులు**
**- రథోత్సవం పై స్వామి లోరిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు నాయకులు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా / ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్ / ఎప్రిల్ :25** గోవిందా ,,,, గోవిందా,,,, నామస్మరణతో గంభీరావుపేట మార్మోగింది కమనీయం,,,, రమనీయంగా,,,,,, శ్రీ సీతా రామచంద్రస్వామి రథోత్సవం గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో వైభోపేతంగా జరిగింది,

శ్రీరామ నవమితో మొదలైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ రోజు ఉదయం ఆలయం నుండి బయలుదేరిన స్వామి వారి రథోత్సవం గ్రామంలోని శ్రీ సీతారామ బజారు పురవీధుల గుండా ఊరేగించారు, పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మహిళలు మంగళహారధులతో పాటు కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు,

పరిసర ప్రాంతాలకు చెందిన వేలాదిమంది భక్తులు రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు ప్రతి ఏటా మాదిరిగానే ఆలయంలో తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి,

రథోత్సవం పురస్కరించుకొని గ్రామంలో జాతర సందడి నెలకొని ఉంది రథోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా ఆలయ కమిటీ నిర్వాహకులు మాజీ జడ్ పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ తో పాటు కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు,

రథోత్సవం పై ఊరేగుతున్న స్వామిలోరిని గంభీరావుపేట మండల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులతో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, ఎల్లారెడ్డిపేట ,గంభీరావుపేట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, హామీద్,

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, కొమిరిశెట్టి తిరుపతి, నాయకులు బండారి బాల్ రెడ్డి , గుండాడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# వాకింగ్ చేస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ...







**- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి వినూత్న ప్రచారం ...**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్):**

ఖమ్మం:కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం సాయంత్రం నగరంలోని గొరిల్లా పార్క్ సమీప వాకర్స్ ప్యారడైజ్ లో, ట్యాంక్ బండ్ వద్ద ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి వాకింగ్ చేస్తూ.. అక్కడ వాకింగ్ చేస్తున్నవారిని పలకరిస్తూ... ఓట్లు అభ్యర్థించారు. అమ్మా..అక్కా.. అంటూ ఆప్యాయంగా మాట్లాడించారు. చేతి గుర్తుపై ఓటేసి.. తనను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని వివరించారు.

**కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సమావేశం..**

కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సమావేశానికి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థి నాయకులంతా తమ ప్రాంతాల్లో యువ న్యాయ్ పథకం గురించి వివరించి, చైతన్యం నింపి .. భారీ మెజారిటీకి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, షేక్ అబ్దుల్ రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన దోతి మాజీ సర్పంచ్...





**మద్నూర్ /ఏప్రిల్ 25(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** డో%శీ%గ్లీ మండలం దోతి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కాశినాథ్ పటేల్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మి కాంత రావు దోతి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. ఉమ్మడి మండలాల్లో ఆయా పార్టీల నాయకులు ఒక పార్టీ నుండి మరొక పార్టీ మళ్ళీ మరొక పార్టీలో చేరడం తో ఉమ్మడి మండలాల ప్రజలకు వీరి యొక్క వ్యవహారాలు అంతు చిక్కాక తలలు పట్టుకోవడం జరుగుతుంది. ఎవరి మాటలు నమ్మాలి ఎవరి మాటలు నమ్మకూడదు ఓటర్లు అయోమయం లో ఉన్నారు. డో%శీ%గ్లీ మండలం దోతి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాశినాథ్ పటేల్ ఇప్పటి వరకు గత 10 సంవత్సరాలు బి. ఆర్. ఎస్. పార్టీలో ఉండి మొన్న బీజేపీ పార్టీలో బిబి పాటిల్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ కండువా వేసుకోవడం జరిగింది. ఇప్పుడు జుక్కల్ ఎమ్మెల్యే కాంత రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉమ్మడి మండలాల ప్రజలలో రాబోయే ఎన్నికల్లో ఓట్లు ఏ పార్టీకి మద్దతు పలుకుతారో అంతుచిక్కడం లేదు. ఏది ఏమైనా జుక్కల్ నియోజక వర్గంలో ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ యొక్క సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే లక్ష్మి కాంత రావు అభివృద్ధి పనులకు ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం స్పష్టంగా ఏర్పడుతూండటం తో జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు ఖాయం గా కనబడుతుంది.

# వెల్దిలో ఘనంగా శ్రీ గంగామాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం





**- నేడు అమ్మవారి కళ్యాణం**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 25:** మండలంలోని వెల్లివెల్ది గ్రామంలో గొల్ల కురుమల కుల దైవం అయిన శ్రీ గంగామాత విగ్రహాన్ని నూతనంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రాల మధ్య బుధవారం రాత్రి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు భక్తిశ్రద్ధలతో హోమం నిర్వహించారు. అలాగే గురువారం గంగకు వెళ్లుట, గంపలు తీయుట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి యాదవ సంఘం నాయకులు భక్తి భావాన్ని చాటుకున్నారు. శుక్రవారం జరిగే అమ్మవారి కళ్యాణంతో శ్రీ గంగామాత ప్రతిష్టాపన మహోత్సవ ఉత్సవాలు ముగుస్తాయని యాదవ సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రాపాక వెంకటయ్య. నక్కల ఆశయ్య, ఎలబోని ఐలయ్య, రాపాక శ్రీనివాస్, జక్కుల అశోక్, సారయ్య, ఉపేందర్, జక్కుల శ్రీనివాస్, యాదగిరి, రాజు, శివ, మహేందర్, వజ్జ అశోక్, ఒగ్గు పూజారి బర్మ రాముగణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మదన్నకు బ్రాహ్మారథం పట్టిన ప్రజలు..!?





**- కవ్వకుంట్ల కుటుంబానికి బానిసలా వ్యవహారిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి**
**- ఇక్కడి ప్రజల ట్లు అడిగే హక్కులేదు**
**- వెల్దుర్తి ప్రచార సభలో విమర్శల వర్షం కురిపించిన - కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు**
**- అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఇస్తామని నమ్మించి గొంతుకోసింద్రు - మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి**
**- బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే - ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి**
**- లక్షల కోట్లు తిన్న కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లకు ప్రజలే బుద్ది చెప్పుతారు - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ్వన్నగారి ఆంజనేయులు గౌడ్**

**మెదక్ బ్యూరో /వెల్దుర్తి /ఏప్రిల్ 25(అక్షరం న్యూస్):** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మాసాయిపేట మండలం నుండి ఎన్నికల ప్రచారంకు శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామాల మీదుగా సాగిన రోడ్డు షాకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన వచ్చింది. కాంగ్రెస్ శ్రేణులతో పాటు సామాన్య ప్రజలుకూడా ఎంపీ అభ్యర్థి నీలం మధుకు గ్రామ గ్రామాన ఘన స్వాగతం పలికారు..మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారంకు అన్ని వర్గాల ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది.అనంతరం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రచార సభలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ... కల్వకుంట్ల కుటుంబానికి బానిస అయిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డికీ ఇక్కడి ప్రజల ఓట్లు అడిగే హక్కులేదని ఏద్దేవా చేశారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ్వన్నగారి ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ప్రచారం ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించింది...బిజెపి, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని మోసపూరిత వాగద్దానాలతో వచ్చే పార్టీల మాయమాటలను నమ్మిపోవద్దని... తీవ్ర పదజాలాలతో విమర్శించారు. రామంతాపూర్ మసాయిపేట, బొమ్మరం, కొప్పుల పల్లి, నెల్లూర్,వెల్దుర్తి,మంగళపర్తి,కుకునూర్, కంచన్ పల్లి, మానేపల్లి, పాంపల్లి,ధర్మసాగర్, కొడిపల్లి,దుపలకుంట, సంగయపేట, చిన్నగనపూర్, పోతంశెట్టిపల్లి, అప్పాజిపల్లి, కొల్చారం గ్రామాల్లో రోడ్డుషో నిర్వహించారు..అంతకు ముందు వెల్దుర్తి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఎన్నికల ప్రచార సభ నిర్వహించి... బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ప్రజా వ్యతిరేకవిధానాల పై దుమ్మెత్తిపోశారు. మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ నేతలు తనను నమ్మిచి గొంతుకోశారని ఉద్వేగభారితంగా ప్రశాంగించారు...మదన్ రెడ్డి స్వగ్రామంలో రోడ్డు షోలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ప్రచారం చేశారు..ఈ ప్రోగ్రామ్ లో వెల్దుర్తి ఎంపిపి స్వరూపా నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, నాయకులు తాళారీ మల్లేశం, దామరాంచ పోచయ్య సార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్లు, కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొన్నారు...



# ఖమ్మంలో ఆర్ఆర్ఆర్ జోష్..







**- మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి తో కలిసి నామినేషన్‌కు ర్యాలీగా కదిలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులు..**
**- మద్దతు తెలిపిన వామపక్షాలు..**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 25( అక్షరంన్యూస్):** ఖమ్మం: కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ( ఆర్ ఆర్ ఆర్) నామినేషన్ సందర్భంగా ఖమ్మంలో గురువారం జోష్ నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారు అయ్యాక తొలిసారిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి ఖమ్మం రాగా ఖమ్మం కాంగ్రెస్ శ్రేణుల నుంచి రఘురాం రెడ్డికి కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం లభించింది.

**కాల్వొడ్డు నుంచి కలెక్టరేట్ కు ఆటో, బైకులతో ప్రదర్శన..**

నగరంలోని కాల్వొడ్డు నయాబజార్ కళాశాల నుంచి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘు రాం రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి, కాంగ్రెస్ శాసన సభ్యులు, కొత్తగూడెం సీ పీ ఐ ఎమ్మెల్యే సాంబశివరావు , సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ తో కలిసి తో కలిసి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వచ్చారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లలో వందలాదిగా తరలి వచ్చారు. అనంతరం కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ కు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ , జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావేద్ , మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మువ్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంకర్‌ను అభినంధించిన గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్

**ఖమ్మం/తల్లాడ ఏన్కూర్ ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్):** ఏన్కూర్ మండలంలోని మారుమూల ప్రాంతం కోదండరామాపురం గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన బానోత్ జంకిలాల్, చిలకమ్మల కుమార్తె బానోత్ ప్రగతి ప్రాథమిక విద్యను తిమ్మరావుపేటలో ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ లో చదివి శిక్షణ పొంది వైరా గురుకులంలో సీటు సాధించిన ప్రగతి 10వ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచింది. ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్ ప్రోత్సాహంతో వరంగల్ సి. ఓ. ఈ లో సీటు సాధించి బుధవారం విడుదల అయిన ఇంటర్ ఫలితాలలో 467 మార్కులు సాధించి స్టేట్ 2 వ ర్యాంక్ సాధించింది. చిన్నప్పటి నుండి గురుకులంలో చదువుతూ తమ గ్రామం పేరును తెలంగాణ రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో నిలబెట్టినందుకు వారి కుటుంబం ని గ్రామస్థులందరు అభినందించారు. ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్ మీడియాతో మాట్లాడుతూ 2015లో తమ స్కూల్ ప్రారంభంలో మొట్ట మొదటి అడ్మిషన్ పొందిన ప్రగతి స్టేట్ రెండవ ర్యాంక్ సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందని, ఈ గ్రామం నుండి గురుకుల కొరకు శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి గురుకులాలలో సీట్లు



సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, తమ గ్రామంలోని ప్రతి విద్యార్థికి భవిష్యత్ లో స్కూల్ యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆ గ్రామంలోని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చట్టాలపై అవగాహన, భాధ్యతయుతమైన విధులు చాల కీలకం..





**- పోలీసు విధులు, విధివిధానాలపై ట్రైనీ కానిస్టేబుళ్ల ఇంట్రాక్షన్ మీట్ లో పోలీస్ కమిషనర్..**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్):** చట్టాలను అమలు చేయడం, శాంతి సామరస్యాన్ని కాపాడటం,నేర కార్యకలాపాలు కట్టడి చేయడం వంటి కీలకమైన భాధ్యతలు నిర్వహించాల్సిన ట్రైనీ కానిస్టేబుళ్లు చట్టాలు, నిభందనలపై పూర్తి అవగాహన పెంపొందించుకొని భాధ్యతయుతమైన విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.

తొమ్మిది నెలల పోలీస్ శిక్షణలో భాగంగా సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో రెండు నెలల శిక్షణ పూర్తి చేసుకొని విజయవంతంగా ముందుకు వెళు న్న సివిల్ స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల (ఎస్‌సీటీపీసీ) శిక్షణ కార్యక్రమంలో భాగంగా మౌలిక సదుపాయాలు, బందోబస్తులో విధివిధానాలు, శిక్షణ అంశాలపై పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇంట్రాక్షన్ మీట్ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీసులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడం అనేది ప్రజల నుంచి అందే సహకారంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇప్పటికే మూడు నెలల శిక్షణలో ఇండోర్, ఆవుట్ డోర్ శిక్షణ మంచి తర్ఫీదు పొందుతున్నారని అన్నారు.

అదేవిధంగా లోకసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రైనీ కానిస్టేబుళ్ల య్నొక్క విధులు, విధివిధానాలపై అవగాహన వుండాలని అన్నారు.

ప్రధానంగా ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టంచేశారు. విధుల పట్ల అంకితభావం, నిబద్ధతతో అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు.

పోలీస్ శాఖలో చేరి శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుళ్లు లోకసభ ఎన్నికలలో బాధ్యతలు నిర్వహించవలసి ఉంటుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న విధంగా మన లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి ప్రజల భాగస్వామ్యం, సమాజంతో చక్కని సంబంధాలు, మానవ హక్కుల పట్ల గౌరవం, సాటి ఉద్యోగులతో సమన్వయం, సహాయ సహకారాలు ఎంతో అవసరమని గుర్తించాలని అన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని, అందలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీమ్స్, చెక్ పోస్టులు, మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సభలు, సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలతో అప్రమత్తంగా వుండాలని సూచించారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ గణేష్, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య , ఆర్ ఐ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత నామకే మా ఓటు..







**- వాకర్స్ అభిమానం**
**- నామ నిధులతో గ్రౌండ్ లో వసతులు..**
**- నామకు కృతజ్ఞతలు తెలిపిన వాకర్స్...**
**- పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేసిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్):** బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గురువారం ఉదయం ఖమ్మం లోని పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ నుంచి మంచి స్పందన లభించింది. గ్రౌండ్ లో వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్, మంచినీటి పైపు లైన్, పంపు ఏర్పాటు తో పాటు షటిల్ కోర్టు లో వసతులు కల్పించి న నాయకుడు నామ అని వాకర్స్ తెలిపారు.గ్రౌండ్ ను అభివృద్ధి చేసిన నామకు వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు , కార్పొరేటర్ ఆయిన బుడిగం శ్రీనివాస్ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.నామ ఇచ్చిన లక్షలాది రూపాయల నిధులతోనే గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్, వాటర్ పైపు లైన్,పంపు, షటిల్ కోర్టు తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. తప్పని సరిగా ఈ సారి కూడా నామకే ఓటు వేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రదాతకే తమ ఓటు అని చెప్పారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరిని నామ కలిసి ఈ ఎన్నికల్లో తనకే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.మంచి మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలా అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే తప్పనిసరిగా బీఆర్ ఎస్ ఎంపీలు గెలవాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఎన్నో సమస్యలపై గొంతు విప్పి, పోరాడానని చెప్పారు. ప్రతి ఒక్కరూ తన గెలుపునకు కృషి చేసి పార్లమెంట్ కు పంపిస్తే జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో

రూ 8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బుడిగం శ్రీను, కార్యదర్శి వెంకట్, 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పార్థసారథి, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మన్యం వెంకట రమణ, భాస్కర రావు, ఉయ్యూరు కోటయ్య, జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపికి భారీ షాకిచ్చిన వడ్డేపల్లి

**- సీఎం రేవంత్ రెడ్డి దీపాదాస్ మున్షి సమక్షం లో తిరిగి సొంత గూటికి**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 25/అక్ష రం న్యూస్:పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తు న్న తరుణంలో జహీరాబాద్ పార్లమెంట్ ని యోజకవర్గంలోని ఎల్లారెడ్డి అసెంబ్లీ నియో జకవర్గంలో భారతీయ జనతాపార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది ఎల్లారెడ్డి నియోజ కవర్గ ఇంచార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి బిజెపి కి షాకిచ్చి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాలఇన్చార్జ్ దీపాదాస్ మున్షి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఆయనతో పాటు ఎ ల్లారెడ్డి నియోజకవర్గంలోని ఆయా మండ లాలకు చెందిన ఆయన అనుచరులు కూ డా భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరా రు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అ త్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన ఆయన గత అసెంబ్లీ ఎన్నికలసమయంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి కాంగ్రెస్ అధిష్టా నం ఆయనకు టికెట్ నిరాకరించడంతో బి జెపిలోకిచేరారు. బిజెపి నుంచి పోటీ చేసి దాదాపు 27000 ఓట్లను సాధించారు గత కొంతకాలంగా ఆయన బిజెపి పార్టీ కార్యక్ర మాలకు దూరంగా ఉంటున్నారు పార్లమెం టు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బి జెపికి భారీ షాకిచ్చారు ఎల్లారెడ్డి నియోజక వర్గంలో బిజెపి మంచి పట్టున్ననాయకుడి నీ కోల్పోగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పా ర్టీకి మరింత బలం చేకూరింది

## మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 25/అక్ష రం న్యూస్:** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మత్తమాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరి యా వ్యాధి పై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు గ్రామంలోని వీధుల గుండా ర్యాలీ ని ర్వహిస్తూ పరిసరాలలో పరిశుభ్రత పాటిం చాలని మురికి నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు ఈ సందర్భంగా వై ద్య అధికారి శరత్ మాట్లాడుతూమలేరి యా వ్యాధిని ప్రపంచంలోనే తొలిసారిగా జంట నగరాలైన సికింద్రాబాద్ లోని ఫీవర్ ఆసుపత్రిలో సర్వోనాల్డ్ ద్రస్ అనే శాస్త్రవేత్త గుర్తించారని తెలిపారు ఈ వ్యాధి వల్ల చలి వణుకుతూ కూడిన అత్యధిక జరం తలనొ ప్పి వాంతులు లాంటి లక్షణాలు ఉంటాయ ని ప్రజలు తామునివాసం ఉండే పరిసరాల లో మురికినీరు నిలువ లేకుండా పరిశుభ్ర త పాటించాలని సూచించారు ఈ కార్యక్ర మంలో డివిజనల్ ఆరోగ్య బోధకులు దస్తి రామ్ వైద్య సిబ్బందిఆరోగ్య కార్యకర్తలు ఆ శ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి మండల స్థాయి పోలింగ్ బూత్ కార్యకర్తల సమావేశం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 25/అక్ష రం న్యూస్:** గంధారిమండల కేంద్రంలోని హరాలే ఫంక్షన్ హాల్లో గురువారం భారతీ య జనతా పార్టీ మండల స్థాయి పోలింగ్ బూత్ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఎమ్మె ల్యే వెంకటరమణారెడ్డి రాష్ట్ర కార్యవర్గ స భ్యుడు బాణాల లక్ష్మారెడ్డి మాజీ మంత్రి నే రెళ్ల ఆంజనేయులు హాజరయ్యారు ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్త పార్టీ కోసం కష్టపడి పనిచేసి భార తీయ జనతా పార్టీ జహీరాబాద్ ఎంపీ అ భ్యర్థి బీ బీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని సూచిం చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి రాంరెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు జిల్లా ప్రధాన కార్యదర్శి రవీం దర్ రావు తానాజీ రావు రాష్ట్ర నాయకు లు మర్రి బాపురెడ్డి పోతంగల్ కిషన్ రావు గంధారి మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు తదితరులు బిజెపి నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## జహిరాబాద్ ఎంపీ సిటు బరిలో మద్నూర్ వాసి కర్రేవార్ రాములు



**మద్నూర్ /ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జహిరాబాద్ పార్లమెంట్ ఎన్నికల బరిలో మద్నూర్ కేంద్రానికి చెందిన కర్రేవార్ రాములు నామినేషన్ దాఖాలు చేయడం జరిగింది. గురువారం రోజున సంగారెడ్డి నామినేషన్ కార్యాలయం లో ఒక సెట్ నామినేషన్ వేసి బరిలో నిల్చోవడం జరిగింది. కర్రేవార్ రాములు మాట్లాడుతూ రాజకీయంగా 30 ఏళ్ళనుండి కలిగినటువంటి అనుభవం తో పోటీలో నిల్చోవడం జరిగింది. కర్రేవార్ రాములు గతంలో బీజేపీ పార్టీ నుండి మద్నూర్ ఎంపీటీసిగా పోటీ చేసి భారీ మెజారిటీ తో గెలుపొందటం జరిగింది. జహిరాబాద్ సెగ్మెంట్ అభివృద్ధి కోసం, ప్రధానంగా విద్య, వైద్యం, గ్రామ ప్రజలకు సౌకర్యాలు, సదుపాయాలు, నిరోద్యోగ యువతకు ఉపాధి కలిపించే విధంగా ఎన్నికల బరిలో నిల్చి అన్ని వర్గాల యొక్క ప్రజల యొక్క ఆశీర్వాదం తో జహిరాబాద్ ఎంపీ సిటు స్వాతంత్ర అభ్యర్థిగా ప్రజల యొక్క ఆశీర్వాదం తో గెలుపొందటం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి జిల్లా ఉమ్మడి మండలాలు మద్నూర్ మండలం నుండి స్వాతంత్ర అభ్యర్థిగా కర్రేవార్ రాములు, డో%శీ%గ్లీ మండలం సిర్పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీ బి. బి. పాటిల్ బీజేపీ పార్టీ అభ్యర్థిగా ఇద్దరు జహీరాబాద్ ఎంపీ స్థానానికి పోటీలో నిల్చోవడం గమనార్హం.

## నూతన పోలీంగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 25:** లోకసభ ఎన్నికల నిమిత్తం మండలంలోని అయ్యవారిగూడెం, లక్ష్మీతండ గ్రామ పంచాయతీల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను స్టేషన్ ఘనాపూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న గురువారం సందర్శించారు. మండలంలో ఇంతకు ముందు 54 పోలింగ్ కేంద్రాలు ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలతో 56 పోలింగ్ కేంద్రాలు అయ్యాయి. కార్యక్రమంలో తహసీల్దార్ పురం యుగేందర్, ఆర్ ఐ శ్రీనివాస్, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై ఆత్యాచారం: నిందితుడిపై కేసు నమోదు

**రఘునాథపల్లి, ఏప్రిల్ 25:** మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన యువకుడు ఆత్యాచారం చేసిన సంఘటన మండలంలోని కన్నాయిపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి కన్నాయిపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు మైనర్ బాలికపై ఆత్యాచారం చేశాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మైనర్ బాలికపై ఆత్యాచారానికి పాల్పడిన యువకునిపై ఆత్యాచారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు

## ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలి

**- అడిషనల్ డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్):** ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలని హనుమకొండ జిల్లా అడిషనల్ డిఆర్డిఓ పిడి, భీమదేవరపల్లి మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూర్, కొత్తపల్లి, కొప్పూర్, గాంధీనగర్ గ్రామాలలో ఉపాధి హామీ పనులను, నర్సరీలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను పరిశీలించారు. పాఠశాలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని, కూలీలకు వేతనం ప్రభుత్వం పెంచిందని, ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరేల చూడాలని అన్నారు. ప్లాంటేషన్ మేనేజర్ మాట్లాడుతూ నర్సరీలో మొక్కల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, మొక్కల పెరుగుదలకు ఉపయోగపడే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.వీరేశం, పంచాయతీరాజ్ ఏ ఈ సంతోష్ కుమార్, వివిధ గ్రామాల కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## తల్లాడ పిహెచ్సీసీ ఆధ్వర్యంలో మలేరియా దినోత్సవం..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్):** ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవ సందర్భంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలకు మలేరియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు, ఫైలేరియా వ్యాధిలు దోమ కాటు వల్ల సంభవిస్తాయి వీటిని రాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఈ వ్యాధుల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు ముఖ్యంగా నీటి నిల్వలు ఉన్నచోట దోమల యొక్క వృద్ధి చెంది ఈ యొక్క వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధులు దోమ కాటు వల్ల మాత్రమే వస్తాయని, ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం అదేవిధంగా మురికినీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో మట్టితో నింపటం, నీటి నిల్వ ప్రాంతాలలో టీ మోపాస్ మందును పిచికారి చేసినట్లయితే దోమల యొక్క లార్వాలు నశించి దోమల యొక్క వృద్ధిని నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కర్ హెల్త్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, మేరమ్మ, భద్రమ్మ, కళావతి, నిర్మల, సోమల నాయక్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి /ఏప్రిల్25 /అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎ న్ఎస్ యుఐ అధ్యక్షుడు సర్దార్ నాయక్ వివాహ వేడుకలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మ దన్ మోహన్ రావు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు గురువారం జరిగిన వివాహ వేడుకలకు ఆయనతోపాటు హాజరైన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## జాయ్ మెడికల్ షాప్ ప్రారంభించిన వైరా ఎస్ఐ



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్):** వైరా మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో జాయ్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ షాప్ ను వైరా ఎస్ఐ వంశీకృష్ణ భాగ్యరాజ్ బధవారం ప్రారంభించారు. గ్రామీణ వైద్యుడు విసనపల్లి కృష్ణ ముసలిమడుగు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ అండ్ జనరల్ స్టోర్, దాని ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విసనపల్లి కృష్ణ – గ్రేస్ దీన కుటుంబ సభ్యులు ఎస్ఐ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యరాజు మాట్లాడుతూ నాణ్యమైన మందులు ప్రజలకు అందించాలని, గ్రామంలో మంచిపేరు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సరిత, నాగేంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సివిల్స్ ర్యాంకర్ కొయ్యడ ప్రణయ్‌ని సన్మానించిన గవర్నర్

**జనగామ జిల్లా/ రఘునాథ పల్లి /( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 25 :** యూపీఎస్సీ ప్రకటించిన ఫలితాల్లో ఐఏఎస్ ర్యాంక్ సాధించిన మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రణయ్ కుమార్ వారి తల్లిదండ్రులుని గురువారం రాజ్ భవన్ లో గవర్నర్ రాధాకృష్ణన్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కొయ్యడ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో మర్చిపోలేని ఇలాంటి రోజు కోసమే వేయికళ్లతో ఎదురుచూస్తున్నానని అన్నారు కడుపు పెదరికంలో పుట్టి సివిల్ ర్యాంకు సాధించినందుకు గవర్నర్ ప్రశంసించారని వారు ఆనందంగా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఐఏఎస్ బాల మాయా దేవి, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# చట్టాలపై అవగాహన, భాధ్యతయుతమైన విధులు చాల కీలకం..





**- పోలీసు విధులు, విధివిధానాలపై ట్రైనీ కానిస్టేబుళ్ల ఇంట్రాక్షన్ మీట్ లో పోలీస్ కమిషనర్..**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్):** చట్టాలను అమలు చేయడం, శాంతి సామరస్యాన్ని కాపాడటం,నేర కార్యకలాపాలు కట్టడి చేయడం వంటి కీలకమైన భాధ్యతలు నిర్వహించాల్సిన ట్రైనీ కానిస్టేబుళ్లు చట్టాలు, నిభందనలపై పూర్తి అవగాహన పెంపొందించుకొని భాధ్యతయుతమైన విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. తొమ్మిది నెలల పోలీస్ శిక్షణలో భాగంగా సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో రెండు నెలల శిక్షణ పూర్తి చేసుకొని విజయవంతంగా ముందుకు వెళ్తున్న సివిల్ స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల (ఎస్‌సీటీపీసీ) శిక్షణ కార్యక్రమంలో భాగంగా మౌలిక సదుపాయాలు, బందోబస్తులో విధివిధానాలు, శిక్షణ అంశాలపై పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇంట్రాక్షన్ మీట్ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీసులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడం అనేది ప్రజల నుంచి అందే సహకారంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇప్పటికే మూడు నెలల శిక్షణలో ఇండోర్, ఆవుట్ డోర్ శిక్షణ మంచి తర్ఫీదు పొందుతున్నారని అన్నారు. అదేవిధంగా లోకసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రైనీ కానిస్టేబుళ్ల య్నొక్క విధులు, విధివిధానాలపై అవగాహన వుండాలని అన్నారు. ప్రధానంగా ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు.

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం..





**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్) ఖమ్మం:** నగరంలోని 48వ డివిజన్ లో టీబీపీఎల్ క్రికెట్ టోర్నీ విజేతలకు కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం రాత్రి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఓ మంచి క్రికెటర్ నేనని, కాలేజ్ సమయంలో బాగా ఆడేవాడినని, హెచ్ సీ ఏ లో ప్యాటరన్ గా చేశానని గుర్తుచేశారు. 36 టీములతో ఆడించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, నాయకులు యడ్లపల్లి సంతోష్, బోజెడ్ల సత్యనారాయణ, లక్ష్మీ, కొప్పుల చంద్రశేఖర రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తికొండ వీరబాబును అభినందించిన కేంద్ర మాజీ





**ఖమ్మం/వైరా ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ గా వైరా కు చెందిన గుత్తికొండ వీరబాబును నియమించబడ్డ గుత్తికొండ వీరబాబును కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు. శ్రీమతి రేణుక చౌదరి అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మరియు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల. సంతోష్, నంద్రు నాగరాజు, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల రత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రంగారావు,రేచర్ల పుల్లయ్య, కంభంపాటి సత్యనారాయణ, కట్ల సాయి, దగ్గుపాటి రవి, గుడిపూడి వెంకటేష్, గున్నాల అను.
తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసిన తహసిల్దార్



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం తల్లాడ మేజర్ పంచాయతీలో తల్లాడ తహ శీల్దార్ రవికుమార్ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ఓటు హక్కు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు అయినాల రామలింగేశ్వర రావు, కేతినేని చలపతిరావు, గాదే కృష్ణారావు, ఆర్ఐ భాస్కర్ నాయక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇంటర్ లో సత్తా చాటిన పద్మశాలి బిడ్డ ఉడుత నక్షత్ర



**చొప్పదండి/కరీంనగర్, ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్ ):** బుధవారం రోజు ప్రకటించిన ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉడుత నక్షత్ర ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎంపీసీ విభాగంలో 983 మార్కులను సాధించి సత్తా చాటిన కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రానికి చెందిన గుణశేఖర్ – భార్గవి దంపతుల కుమార్తె నక్షత్ర కరీంనగర్ లోని ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల ఎంపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదివింది.

నక్షత్ర తల్లిదండ్రులు ఆయిల్ మిల్, లేడీస్ సంపోరియం లో వ్యాపారం చేసుకుంటూ తన కుమార్తెను చదివించడంతో నక్షత్ర ప్రణాళిక బద్ధంగా చదివి ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచింది.

ఈ సందర్భంగా సివిల్స్ లో కూడా రాణిస్తా ఆమె అక్షరం న్యూస్ తో మాట్లాడుతూ కష్టపడి చదివి సివిల్స్ లో రాణించేందుకు కృషి చేస్తానని నక్షత్ర తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తానని భవిష్యత్తులో సివిల్స్ లో రాణించి పేదలకు తన వంతు సాయం చేస్తాను అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

# కిష్టంపేట్ అంగన్వాడి స్కూల్లో ఈసీసీఈ డే వార్షికోత్సవం

**కాల్వ శ్రీరాంపూర్ ,పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 25 వ అక్షరం న్యూస్:** మండలంలోని కిష్టంపేట గ్రామంలో రెండవ అంగన్వాడి సెంటర్లో ఈసీసీఈ వేడుకలు సూపర్వైజర్ సావిత్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్మించారు. ఈ కార్యక్రమం భాగంగా సూపర్వైజర్ సావిత్రి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాలకు హాజరయ్యేలా చూడాలని ప్రైవేట్ స్కూల్ కంటే కూడా నాణ్యమైన విద్యను అందించేందుకు అంగన్వాడీ కేంద్రాలలో కూడా ప్రీ స్కూల్ పిల్లల యొక్క సిలబస్ బుక్స్ డిపార్ట్మెంట్ అందించనున్నారు. పిల్లల యొక్క సిలబస్ బుక్స్ డిపార్ట్మెంట్ అందించదున్నారు పిల్లలకు ఎల్కేజీ బుక్స్4 ం పిల్లలకు యూకేజీ బుక్స్ విద్య అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగడి టీచర్లు దేవేంద్ర, ఆయమ్మ వనిత, మరియు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాలకు హాజరయ్యేలా చూడాలని ప్రైవేట్ స్కూల్ కంటే కూడా నాణ్యమైన విద్యను అందించేందుకు అంగన్వాడీ కేంద్రాలలో కూడా ప్రీ స్కూల్ పిల్లల యొక్క సిలబస్ బుక్స్ డిపార్ట్మెంట్



అందించనున్నారు. పిల్లల యొక్క సిలబస్ బుక్స్ డిపార్ట్మెంట్ అందించదున్నారు పిల్లలకు ఎల్కేజీ బుక్స్4 ం పిల్లలకు యూకేజీ బుక్స్ విద్య అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగడి టీచర్లు దేవేంద్ర, ఆయమ్మ వనిత, మరియు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు?.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609